## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:84 | శనివారం, అక్టోబరు 18, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## ఖనిజాల విలువ జోడింపుతో రూ.30 వేల కోట్ల ఆదాయం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు
వద్దెర్లకు లీజు విధానం సిద్ధం చేయాలి
15% రిజర్వేషన్ ప్రతిపాదనలకు సన్నాహాలు
మైనింగ్‌లో డ్రోన్, శాటిలైట్ విశ్లేషణ
ఉచిత ఇసుక సరఫరా సమర్థవంతంగా అమలు
వ్యవస్థాగత లోపాలకు అవకాశం ఇవ్వొద్దు
కడప స్టీల్ ప్లాంట్‌కు ముడి ఇనుముపై అధ్యయనం

మిగతాది 2లో




# బంద్ ఫర్ జస్టిస్..
# నేడు రాష్ట్ర బంద్

» బిసి సంఘాలకు అన్ని పార్టీల మద్దతు
» బిజెపి లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబరు17:** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, లెఫ్ పార్టీలు కూడా బంద్‌ఉ మద్దతు ఇచ్చాయి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆవేదనను తెలియచేయాలని ఆర్ .కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఇప్పటికే అన్ని పార్టీలను నేరుగా కలిసి కోరారు. బిసి బంద్‌కు అందరి మద్దతు ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

మిగతాద్ది 2 లో



## హరీష్‌కు మంత్రి సీతక్క కౌంటర్

**హైదరాబాద్:** క్యాబినెట్‌లో రాద్ధాంతం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటరిచ్చారు. క్యాబినెట్‌లో రాద్ధాంతం జరిగిందని హరీష్ నిరూపించగలరా? అంటూ సవాల్ విసిరారు. ‘ నిన్న క్యాబినెట్లో ఎలాంటి రాద్ధాంతం జరగలేదు.

2 లో



## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

» ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు
» గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా

**హైదరాబాద్,అక్టోబర్17 :** తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది.

## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

» అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ
» మరోమారు అక్కసు వెళ్లగక్కిన రాజగోపాల్



**నల్లగొండ,అక్టోబర్17 :** మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకున్నానని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారని మండిపడ్డారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు నియోజకవర్గంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే.

2లో..

## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

» ఆర్ కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్17 :** బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు.

## ‘రాష్ట్ర క్యాబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరి తయారైంది’



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు సెటైర్లు వేశారు. మంత్రులు వారి పంచాయితీలు చెప్పుకోవడానికే క్యాబినెట్ మీటింగ్‌లు పెడుతున్నారని ఆరోపించారు.

02



## రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా

**హైదరాబాద్,అక్టోబరు17** హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది. మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడంలేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ కరమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

**వాషింగ్టన్,అక్టోబర్17 :** ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం.

2లో..




## హైదరాబాద్‌లోని విదేశీ నగదు మార్పిడి సంస్థల్లో ఈడీ సోదాలు

2లో..

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

» ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు
» భారీగా ఆయుధాలు అప్పగింత
» వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం

2లో..

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

మొదటిపేజీ తరువాయి

స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల పక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

# ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

మొదటిపేజీ తరువాయి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరుతో జారీ చేసిన అంశాలపై సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఆయన స్పందిస్తూ కేవలం ప్రజలకు మేలు చేసేందుకే అని అన్నారు. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు . మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు. ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.

# గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి

అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ-పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు. ఈ తరహా ఆంక్షలపై ఎన్నారైలు మండిపడుతున్నారు.

# బంద్ ఫర్ జస్టిస్.. నేడు రాష్ట్ర బంద్

మొదటిపేజీ తరువాయి

బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు కాంగ్రెస్ డెడికేషన్ కమిషన్ పెట్టి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలని ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి బీసీ బంద్‌కి మద్దతు కోరారని గుర్తుచేశారు. ఆర్. కృష్ణయ్యపై గురుత్వర బాధ్యత ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్. కృష్ణయ్య తెలంగాణలో చేసే ప్రయత్నం ఢిల్లీలో కూడా చేయాలని కోరారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లని ఆర్. కృష్ణయ్య ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. తాము కూడా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వారితో కలిసి ఢిల్లీకి వచ్చి ప్రధాని మోదీని, రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. కాంగ్రెస్ బీసీ కులగణన చేసి, 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. బీసీలకు న్యాయం చేసి బీజేపీ క్రెడిట్ తీసుకున్న తమకు నష్టం లేదని చెప్పుకొచ్చారు. కేబినెట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం తెలిపి గవర్నర్‌కి పంపించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ అంశంపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ చర్చిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వాతంత్రం ఉంటుందని ఉద్ఘాటించారు. అప్పుడప్పుడూ సమస్యలు వస్తాయని.. అవి సద్దుమనుగుతాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదని.. సమస్యలన్నీ సద్దుమనుగుతాయని తెలిపారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని, టీ కప్పులో తుఫాన్ లాంటివేనని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

మొదటిపేజీ తరువాయి

అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

# లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

మొదటిపేజీ తరువాయి

మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్టోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు

దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

# హరీష్‌కు మంత్రి సీతక్క కౌంటం

మొదటిపేజీ తరువాయి

క్యాబినెట్ ఎజెండా, ప్రజల సమస్యలు తప్పా ఇంకేమీ చర్చ జరగలేదు. జరగని విషయాలను జరిగిందని మాట్లాడి హరీష్ రావు దిగజారిపోయారు. హరీష్ రావు నీచమైన స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారు. నిన్న వ్యక్తిగతంగా సీఎంతో మాట్లాడినపుడు కూడా ఇతర మంత్రుల మీద చర్చ చేయలేదు. రాష్ట్రంలో గన్ కల్చర్ తెచ్చింది బీఆర్ఎస్ పార్టీ. అబద్ధానికి నిలువెత్తు సాక్ష్యం హరీష్ రావు. దండుపాళ్యం, దండుకున్న పాళ్యం బీఆర్ఎస్ పార్టీనే' అని విమర్శించారు మంత్రి సీతక్క.

# 'రాష్ట్ర క్యాబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరి తయారైంది'

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం (అక్టోబర్ 17) తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. హరీష్ మాట్లాడుతూ.. 'మంత్రులు గ్రూపులుగా విడిపోయారు. దంళుపాళ్యం ముఠాకంటే అధ్వాన్నంగా మారింది. మంత్రుల పంచాయితీ చెప్పుకోవడానికే క్యాబినెట్ మీటింగ్. కేసీఆర్ ఢిల్లీలో తిరిగి లోకల్ రిజర్వేషన్ల వాటా, నీళ్ల వాటాను సాధించారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి కమీషన్లు.కాంట్రాక్టుల వాటాల కోసం కొట్లాడుతున్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరిస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనతో అతితక్కువ ఇండస్ట్రీలు వచ్చాయి. టీఎస్ ఐపాస్ ఏర్పడిన తర్వాత పరిశ్రమల రాక సంఖ్య పెరిగింది.మా హయాంలో పారిశ్రామిక వేత్తలకు ప్రాధాన్యాత ఇచ్చాం. మీరు వ్యాపార వేత్తలకు తుపాకులు గురి పెడుతున్నారు. గన్ కల్చర్ తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఖనిజాల విలువ జోడింపుతో రూ.30 వేల కోట్ల ఆదాయం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు.

శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు తెలిపారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు.ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సీఎం సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా రూ. 50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ. 20-30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్‌లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.వడ్డెర్లకు మైనింగ్ లీజుల కేటాయింపు అంశంపై విధానాన్ని తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వడ్డెర్లు, సొసైటీలకు 15 శాతం మేర గనుల్లో రిజర్వేషన్ కల్పించే అంశాన్ని వచ్చే కేబినెట్‌లో చర్చించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. సీనరేజి, ప్రీమియం మొత్తాల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని ఆదేశించారు.రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్‌తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్‌కు ముడి ఇనుము ఖనిజం సరఫరాపై కూడా అధ్యయనం చేయాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవస్థలో

# హైదరాబాద్‌లోని విదేశీ నగదు మార్పిడి సంస్థల్లో ఈడీ సోదాలు

మొదటిపేజీ తరువాయి

ఆర్‌బీఐ లైసెన్స్ లేకుండానే సంస్థలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులపై ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫోరెక్స్ సంస్థల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. గతంలో ఆర్‌బీఐ అధికారులు నిర్వహించిన దాడుల్లోనూ ఆయా సంస్థల్లో అవకతవకలు బయటపడ్డాయి. దీంతో ఈడీ కూడా దాడులు చేసింది.

అయితే, ఆర్‌బీఐ అనుమతి లేకుండానే బోగస్ పత్రాలతో సంస్థలు నడిపిస్తున్నట్టు బయటపడింది. ప్రిజం ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విక్టరీ ఫారెక్స్, ట్రావెల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, డిజిటల్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి కొన్ని సంస్థలు... అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయని ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఆయా సంస్థలు ఫెమా నిబంధనలు ఉల్లంఘించాయని ఈడీ పేర్కొంది. ఈ మేరకు దాడుల్లో నకిలీ పత్రాలు, ల్యాప్ టాప్, మొబైల్ ఫోన్‌లు రూ. 11.99 లక్షల నగదు, రూ. 26.77 లక్షల విదేశీ మారకం స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు.

# బిసి రిజర్వేషన్ల కోసం ఆంధ్రాలో జెఎసి బిసి బిల్లుపై మోడీతో బాబు మాట్లాడాలి

**26న మరోమారు సమావేశమై జెఎసి ఏర్పాటుకు నిర్ణయం**

పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్‌లో జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల కోసం పోరాటం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ కుల సంఘాలు భేటీ అయ్యాయి. డాక్టర్ ఎన్. మారేష్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నేతలు, ప్రతినిధులు శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న అన్ని బీసీ కుల సంఘాలు కలసి జేఏసీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం బీసీ బిల్లుతోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని కోరారు. టీడీపీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదగాలన్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు బీసీ బిల్లుపై దృష్టి సారించాలని వినతి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతామన్నారు. చంద్రబాబు బీసీలపై తన చిత్తశుద్ధిని

నిరూపించుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఓబీసీల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబు మిగిలిపోతారని తెలిపారు. బీసీ బిల్లు కోసం యుద్ధాలు అక్కర్లేదని.. లక్షల కోట్ల బ్జడెట్లో అవసరం లేదన్నారు. జనాభాపరంగా బీసీలకు రావాల్సిన వాటా కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో దశలు వారీగా పార్లమెంటులో బీసీ బిల్లు సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్ మారేష్ పేర్కొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీతో రాక

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్‌స్లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ కొనసాగుతున్నారు. ఈ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఎంఐఎం మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

# ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ హైకోర్టుకు వివరించిన ఇసి తరఫు లాయర్

బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది విద్యాసాగర్ హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ సురేందర్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని గత విచారణ సందర్భంగా ఆదేశించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం రిజర్వేషన్లను మరోసారి ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ కూడా రాశామని.. సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి 3 వారాల సమయం కావాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టును కోరారు. ఈక్రమంలో ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు 2 వారాల గడువు ఇచ్చి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మారుమూల గ్రామాలకు సైతం నెట్ సేవలు

**- రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ బలోపేతం**
**- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి**

భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఖర్చులు ఎక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉండే పోస్టల్ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రూ. 5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు.రాబోయే కాలంలో పోస్టల్ సంస్థను ఆదాయం అందించే సంస్థగా తీర్చిదిద్దుతామని పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి ,

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సిరిపురం మధుకర్ 17, 2025:**
నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా మండల అధికారులు పర్యవేక్షించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి, షెట్ పల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుర్రం సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఏ. ఈ.



కాంక్ష లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బేస్ మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని వేలాల గ్రామంలో గల ఇసుక రీచ్ ప్రాంతాన్ని పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఇసుకను తీయాలని, ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణాలకు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ముందుగా ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి రాష్ట్ర బంద్‌కు సహకరించాలి

- **బీసీ హక్కుల కోసం ఐక్యంగా బీసీలు నిలబడాలి**
- **విద్యాసంస్థలు బంద్ కు సహకరించాలి**

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్ 17**
దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘాలు, జేఏసీలు మరియు ప్రజా సంస్థలు ఐక్యంగా 18న జరగనున్న రాష్ట్ర బంద్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ మేరకి బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ మీడియా సమావేశం



నిర్వహించడం జరిగింది. బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షులు పంజాల రేవంత్ మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని, రిజర్వేషన్ పెంపుతో పాటు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 18న జరగనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "బీసీల 42% రిజర్వేషన్ల అమలులోకి వచ్చిన తరువాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించాలని,బీసీ వర్గాల హక్కుల కోసం ఇది నిర్ణయాత్మక పోరాటం అవుతుందని" అన్నారు. బీసీల ఆత్మగౌరవం కోసం, రిజర్వేషన్ల సాధన కోసం, సమాజ సమానత్వం కోసం 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ అజాది ఫెడరేషన్ నాయకులు పిలుపునిచ్చారు.

# ఎస్టిపిపి లో నిఘా పరంగా లోపం ఉండరాదు

- **సింగరేణి జిఎం(సెక్యూరిటీ)చందా లక్ష్మీనారాయణ**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని ఎస్టిపిపి లో నిఘా పరంగా లోపం ఉండరాదని సింగరేణి జిఎం(సెక్యూరిటీ)చందా లక్ష్మీనారాయణ ప్లాంట్ యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం స్థానిక ఎస్టిపిపిని సందర్శించి, లోపల గల సెక్యూరిటీ పోస్టులను తనిఖీ చేశారు.




అనంతరం మూడో యూనిట్ ఏరియా స్టోర్స్ ను తనిఖీ చేసి,సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ప్లాంట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలన్నారు. రక్షణ పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను తెలిపారు .భద్రతాపరంగా ఏమైనా సమస్యలు ఉంటే పై అధికారులకు తెలుపాలన్నారు. అవసరమైన చోట మరికొన్ని సెక్యూరిటీ పోస్టులను అదనంగా ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి జిఎం నర్సింగరావు, ఏజీఎం (పిసిఎస్ )%డ% చీఫ్( ఓ అండ్ ఎం ) మదన్మోహన్, అసిస్టెంట్ కమాండెంట్ సుదేష్ జఖాహర్, ఎస్ఓ టు ఈడి వెంకటయ్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, సీనియర్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# బీసీ బంద్ ను విజయవంతం చేద్దాం టీ బిసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

**జగిత్యాల అక్టోబర్ 17 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసి 18 శనివారం రోజు న తలపెట్టిన తెలంగాణ బంద్ జగిత్యాల జిల్లా లో జయప్రదం చేయాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లో టీబీసీ జేఏసి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీసీ బంద్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో హరి అశోక్



కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి రాజ్యాంగ సవరణ తో బీసీ బిల్లు కు చట్ట భద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్పి పై సుప్రీం కోర్టు తాజా నిర్ణయం దురదృష్టకరమన్నారు. ఈ బంద్ లో బీసీ లు పార్టీలకతీ తంగా పాల్గొని బీసీ ల సత్తా ఏమిటో చూపించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్, కార్యదర్శి ములస్తం శివప్రసాద్, ఉపాధ్యక్షులు వెల్ ముల ప్రకాష్ రావు,విద్యార్థి జేఏ సీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి, లీగల్ సెల్ అధ్యక్షులు కే. రగు నందన్, మీడియా కన్వీనర్ గంగాధర్,జిల్లా, డివిజన్, మండల, శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పలు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన డా.ర్యాకల శ్రీనివాస్

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.17) జనసముద్రం న్యూస్**
భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన గంజి శ్రీశైలం,వరిగంటి లక్ష్మీనర్సయ్య మరియు పేద ముస్లీ మైనారిటీ మహిళా యం.డి యాకుబ్ బీ అనార్యోంతో ఇటీవల మృతిచెందగా పలు మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్



పార్టీ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు, మైనారిటీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన

- **జీవితాన్ని కాపాడే చేతులు.. సిపిఆర్ నేర్చుకుందాం**

**జనసముద్రం న్యూస్ కేశవపట్నం అక్టోబర్ 17**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, సూపర్వైజర్ ఇమ్రాన్ మార్గదర్శకత్వంలో, కేశవపట్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేశవపట్నం 108 ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు సమీపంలో ఉన్నవారు ఎలా స్పందించాలి, సిపిఆర్ ద్వారా ప్రాణాలను ఎలా రక్షించాలి అనే అంశాలపై విద్యార్థినులకు ఆయన ప్రాక్టికల్‌గా వివరించారు. "సిపిఆర్ అనేది అపర సంజీవని.. ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన ప్రాణరక్షణ అని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ మాధవి, క్లాస్ టీచర్ సౌజన్య, 108 పైలెట్ కాజా ఖలీల్ ఉల్లా పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.17) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు పంజాల యాదగిరి గౌడ్ కుమారుడు పంజాల నరేష్ గౌడ్ నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి. ఈ వేడుకలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు రోడ్ద శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎం ఆర్ రవిందర్ జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.17) జనసముద్రం న్యూస్**



యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ,ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జేఏవో ఎం ఆర్ రవీందర్ జన్మదిన వేడుకలు ఎస్సీ,ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో పూలమాలవేసి శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు భువనగిరి డిఈ సంగం వెంకటేశ్వర్లు,పలునాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎస్సీ,ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బొట్ల రాజేశ్వర్,ఎల్ దుర్గయ్య,ఏడిఈ ఆనంద్ రెడ్డి,ఏఈ సాయి కృష్ణ,కమర్షియల్ ఏఈ సదయ్య,సబ్ ఇంజనీర్ రవీందర్,జే ఏ ఓ మల్లేశం,జిల్లా నాయకులు శ్రీకాంత్,నరేష్,సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్ కు అన్ని వర్గాల వారు సహకరించాలి

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17:**



తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికలలో42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అక్టోబర్ 18న తెలంగాణ బంద్ ఉన్నందున అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లాబీసీ సంఘాల నాయకులు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నీ ఎం కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోరారు, ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నరెడ్ల శ్రీనివాస్, వడ్డేపల్లి మనోహర్, అంకం నరేష్, నల్ల రవి, గాదె సత్యం, నీలి శ్రీనివాస్, గాజుల ముఖేష్ గౌడ్, పల్లె భూమేష్, బేర సత్యనారాయణ, తూముల నరేష్, పూదరి తిరుపతి, నీలకంఠేశ్వర్ గౌడ్, రామడుగు లక్ష్మణ్, ఏ. రాజు, విద్యార్థి నాయకులు చేరాల వంశీ పాల్గొన్నారు

# ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**జగిత్యాల అక్టోబర్ 17 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో జగిత్యాల ఓల్డ్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న పి. శివకుమార్ కబడ్డీలో 9వ తరగతి చదువుతున్న అక్షిత్ బాస్కెట్బాల్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ధరావత్ చంద్రకళ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, పిఆర్టియుటి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు, సూర్య ప్రకాష్, శ్రీనివాస్, సురేందర్, మల్లికార్జున్, పద్మ, విద్యాదేవి, సంజీవయ్య, అరుణ, రజిని, రాజేశ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుక్కాపురం గ్రామంలో పిఎసిఎస్ సెంటర్ ను ప్రారంభించిన భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం కుమార్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో శుక్రవారంఈరోజు భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిఎసిఎస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరిస్తుందని సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తుందని. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ మహేందర్ నాయక్ ,, డీఏవో ఎంఏవో ఆర్డీవో ఎమ్మార్వో మానిటరింగ్ ఆఫీసర్ సంఘ సీఈవో సిబ్బంది మరియు మార్కెట్ ఛైర్మన్ రేఖ బాబురావు ఇతర నాయకులు రైతులు పాల్గొనడం జరిగింది..

# 18న రాష్ట్ర బంద్‌కు బీసీ సంఘాల మద్దతు బీసీ హక్కుల కోసం ఐక్యంగా నిలబడాలని పిలుపు

- హన్మకొండ జిల్లా బీసీ అజాది ఫెడరేషన్ అధ్యక్షులు నార్లగిరి మహేందర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17 ఎల్కతుర్తి మండలం**
దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘాలు, జేఏసీలు, ప్రజా సంస్థలు ఐక్యంగా 18న జరగనున్న రాష్ట్ర బంద్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు హన్మకొండ జిల్లా



బీసీ అజాది ఫెడరేషన్ అధ్యక్షులు నార్లగిరి మహేందర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని, రిజర్వేషన్ పెంపుతో పాటు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే 42 శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని కోరారు. బీసీల ఆత్మగౌరవం, సమాజ సమానత్వం కోసం 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి జినుకల లక్ష్మణ్ రావు, బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ గౌడ్, రాజోజు మధుచారి, రాజోజు శ్రీను, నార్లగిరి సుమలత, రాధిక, శ్రీకాంత్, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ జయప్రదం చేయండి కాంగ్రెస్ పిలుపు

- బిసి బంద్ కు మద్దతు ఇస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుపొదెం.వీర య్యా పేర్కొన్నారు.
- బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బిజెపినే

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 17 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
అక్టోబర్ 18 శనివారం జరుగుతున్న బీసీ బంద్ కు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ఇచ్చిన ఆదేశాల



మేరకు, లిభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా కాంగ్రెస్ పార్టీ తరపున బీసీ బంద్ కు పూర్తి మద్దతు తెలుపుతూ, అన్ని స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బంద్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనవలసిందిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పొదెం .వీరయ్య పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రమేలి. బిజెపి నైజం రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికీ బహిర్గతమైందని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంగా రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని కలిసి ఈ అంశంపై విజ్ఞప్తి చేసేందుకు పదేపదే లిఖితపూర్వకంగా అభ్యర్థించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అనుమతి ఇవ్వకపోవడం దురదృష్టకరం. అందువల్ల, బీసీ హక్కుల పరిరక్షణ కోసం, బిజెపి వైఖరిని వ్యతిరేకిస్తూ రేపు జరిగే బీసీ బంద్ నిరసన కార్యక్రమంలో అందరూ చురుకుగా పాల్గొనాలని వీరయ్యకోరారు.

# శృంగారంలో ఉండగా గుండెపోటు వచ్చిందని మొగుడ్ని లేపేసిన భార్య

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 17**
డబ్బుల కోసం వేధిస్తున్నాడని కట్టుకున్న భర్తను చంపేసింది ఓ భార్య. కరీంనగర్ లో జరిగిన ఈ ఘటనలో నిందితురాలితో పాటుగా మరో ఐగురుగురిని కరీంనగర్ టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. కమిషనరేట్‌లో గురువారం సీపీ గౌస్ ఆలం కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కత్తి మౌనిక, సురేశ్ 2015లో లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. సప్తగిరికాలనీలో నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. అయితే ఇటీవల మౌనిక సెక్స్‌వర్కర్‌గా మారింది. అయితే సురేశ్ నిత్యం డబ్బుల కోసం వేధించడంతో విసిగిపోయిన మౌనిక భర్తను చంపాలని నిర్ణయించుకుంది. అయితే ఇందుకోసం తన బంధువులైన అరిగె



శ్రీజ, పోతు శివకృష్ణ, దొమ్మాటి అజయ్, నల్ల సంధ్య ఊరాఫ్ వేముల రాధ, నల్ల దేవదాస్ సాయం కోరింది. ఇందుకు వారు కొన్ని సూచనల కూడా ఇచ్చారు. ఒకరోజు వయాగ్రా మాత్రలు కూరలో కలిపి చంపాలని ప్రయత్నించగా, వాసన రావడంతో సురేశ్ దానిని తినలేదు. ప్లాన్ బీలో భాగంగా%% సెప్టెంబర్17న సురేశ్ మద్యం తాగుతుండగా.. అందులో బీపీ, నిద్ర మాత్రలు పొడిగాచేసి అందులో కలిపింది. అది తాగిన సురేశ్ అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. దీంతో సురేశ్ మెడకు చీరను బిగించి, కిటికి గ్రిల్‌కు వేలాడదీసి ఉరేసి చంపేసింది. శృంగారం చేస్తుండగా.. స్పృహ కోల్పోయాడని తన అత్తమామలకు చెప్పింది. వెంటనే సురేష్ ను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే సురేశ్ మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. మౌనిక ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు ఆమె కదలికలపై ఫోకస్ పెట్టారు. లోతుగా దర్యాప్తు చేయగా మౌనిక అసలు నిజం ఒప్పుకుంది. తానే అరిగెశ్రీజ, పోతు శివకృష్ణ, దొమ్మాటి అజయ్, వేముల రాధ, నల్ల దేవదాస్ సాయంతో హత్య చేసినట్లు ఒప్పుకుంది. నిందితులను టూటౌన్ పోలీసులు అరెస్టు చేసి, గురువారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు..!!

# విద్యార్థినీ విద్యార్థులకు సిపిఆర్ మరియు 108 సర్వీస్ పైన అవగాహన సదస్సు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.17) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మండలం అన్నో జీగూడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉన్న 270 మంది విద్యార్థినీ,విద్యార్థులకు సిపిఆర్ మరియు 108 సర్వీస్ పైన అవగాహన సదస్సు సందర్భంగా బద్రు నాయక్ మాట్లాడుతూ సిపిఆర్ కార్డులో పల్మనరీ రీససిటేషన్ గుండె ఆగిపోయినప్పుడు లేదా ఊపిరి అందనప్పుడు ప్రాణాలు కాపాడే అత్యవసర చికిత్స దీన్ని తెలుగులో హృదయ శ్వాస కోసం పునర్జీవనం అంటారు. సిపిఆర్ చేయడానికి వ్యక్తిని చదునైన నేలపై పడుకోబెట్టి చాతి మధ్యలో నిమిషానికి 100 నుండి 120 సార్లు ఒత్తిడి చేయాలి. చాతి





కనీసం ఐదు సెంటీమీటర్ల లోతుకు వెళ్లేలా గట్టిగా నొక్కాలి. ఎమర్జెన్సీ సేవలు, గుండెపోటు, రోడ్ యాక్సిడెంట్, పాము కాటు, గర్భిణీ స్త్రీలకు,108 అంబులెన్సును వినియోగించుకోవాలని సూచన ఇవ్వడం జరిగింది. 108 సిబ్బంది ఈఎంటి రమేష్, పైలట్ భద్రు నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. చాలా విలువైన సూచనలు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినందుకు 108 పైలట్ భద్రు నాయక్,ఈఎంటి రమేష్ లను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా( సెప్టెంబర్ 17)**
వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బూర ప్రభాకర్ తల్లి బూర భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ



సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట మాజీ సర్పంచ్ స్వయంప్రభ సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు సీనియర్ నాయకులు బూర బాబు మ్యాకల రవి గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తయ్య ముడికే కొండస్వామి రుద్రవేని రవికుమార్ బూర ప్రదీప్ గొనేల శ్రీనివాస్ గొనెల రాజు బూర సుమన్ బూర రాజు బూర సుల్తాన్ సుంకరి పోచయ్య బొల్గం సత్తయ్య మైలారం తిరుపతి ముడికె అంజి తదితరులు ఉన్నారు.

# ధర్మపురి ఎమ్మార్వో కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

- భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
- శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పునఃనిర్మాణం సంబంధించిన భూసేకరణ వేగవంతం చేయాలి



**జగిత్యాల అక్టోబర్ 17 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పునఃనిర్మాణం పనులకు సంబంధించిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ధర్మపురి మండలం ఎమ్మార్వో శ్రీనివాస్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల అక్టోబర్ 17 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ను కార్యాలయం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గం లో పూర్తయిన ఇజిఎస్ పనుల బిల్లులను త్వరితగతిన మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి బిల్లుల మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# బేతోలు గ్రామంలో ఘనంగా ఉర్సు ఉత్సవం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 17**
మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు బేతోలు గ్రామంలో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్దలతో హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా 12వ ఉర్సు సందర్భంగా ఖందిల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి వేట ముస్లింలు జరుపుకుంటారు.



బేతోలు గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల నుంచి 12వ చాదర్. సందల్. ఖందిల్. జెండాలను డీజేతో, డప్పు సప్పులతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులో మహబూబ్ సుభాని దర్గాలో చాదర్. సందన్. ఖందిల్ ను జెండాలని ఉర్సు గుట్టపై తీసుకువచ్చి ప్రతిష్టించారు. శుక్రవారం హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా ఉత్సవాలు గ్రామంలో ఉన్న ముస్లింలు మహబూబ్ సుభాని దర్గా వద్ద సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు (ఫాతిహా) యాటపోతులను తీసుకొని పోయి కందుర్లు చేసి మొక్కులు చెల్లించుకుటారు. ఉర్సు సందర్భంగా గౌసియాపాక్ దర్గా వద్ద ఉన్న జెండా గద్దె వద్ద ప్రార్థనలు (ఫాతిహా) కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఖందిల్ కమిటీ సభ్యులు షేక్ యూసుఫ్. షేక్ మస్తాన్. షేక్ మదర్. షేక్ ఖాదర్ బాబా. షేక్ జావిద్ (సదర్ సాబ్) షేక్ రహీం. షేక్ షరీఫ్. షేక్ ఇమామ్. షేక్ ఖాజా. షేక్ పాషా. షేక్ రఫీ. షేక్ ఇమ్రాన్.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.17) జనసముద్రం న్యూస్**
వలిగొండ మండలం మాందాపురం, అక్కంపల్లి, నాతళ్లగూడెం, లింగరాజుపల్లి, వలిగొండ మార్కెట్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంబించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.మాందాపురం వడ్ల కొనుగోలు కేంద్రంలో విధ్యుత్ తీగలు వేలాడుతు ప్రమాధకరంగా ఉన్నాయని రైతులు ఎమ్మెల్యేకు



తెలియజేయడంతో విధ్యుత్ అధికారులతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడి తీగలు చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయని,కరెంట్ షాక్ తగిలే ప్రమాధం ఉందని వెంటనే తీగలు సరిచేయాలని తెలుపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వడ్ల కొనుగోల్లు జరగాలని అధికారులకు తెలిపారు.

# డిసిసి నూతన అధ్యక్షుడు నియామకం సందర్భంగా అభిప్రాయ సేకరణ

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..**
ఖమ్మం జిల్లా డీసీసీ నూతన అధ్యక్షులు నియామకం సందర్బంగా మధిర నియోజకవర్గం నుండి ఏ బ్లాక్ మధిర, బోనకల్, ఏర్రుపాలెం మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నుండి ప్రతి ఒక్కరిని విడి విడిగా పిలిచి అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్రన్ గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి



మధిర మండలం ఇల్లూరు గ్రామం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తెపరుపు. సంగయ్య గారు,కోట. అంజయ్య గారు,కోట. రాకేష్ అధ్వర్యంలో వారి అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లూరు గ్రామ నాయకులు కోట. వాసు(యస్సీ సెల్ (గ్రామశాఖ),కోట. ఆశోక్, కోట. నగేష్, చాట్ల. భార్గవ్, చాట్ల. అభి, గద్దల. రాకేష్ (మాజీ యస్సీ సెల్ (గ్రామశాఖ),గద్దల. వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి. వరి. మొక్కజొన్న కు కనీస మద్దతు ధర ప్రకటించాలి

● ఏఐయుకెఎస్ నాయకులు

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 17



గంగారం మండల కేంద్రంలో ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది కనీస మద్దతు ధర వరి. పత్తి మొక్కజొన్న పంటలకు కనీస మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటలను ప్రభుత్వ సంస్థలచే కొనుగోలు చేయాలని ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని యాసంగి వరి పంటకు బోనస్ చెల్లించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా పత్తి మొక్కజొన్న వరి తదితర పంటలను ప్రభుత్వ రంగ సంస్థలచే పంట కొనుగోలు చేయాలని లేనియెడల ప్రైవేట్ దళారీలు ఇష్టానుసారముగా రేట్లు నిర్ణయించి కొనుగోలు చేయడంతో రైతులు పెద్ద ఎత్తున మోసానికి గురవుతున్నారు. ముఖ్యంగా ప్రతి సీసీఐచే కొనుగోలు చేయించి క్వింటాలుకు 10000 మొక్కజొన్నలు మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించి క్వింటాలుకు 3000 రూపాయలు వరికి 4000 చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వివిధ వ్యవసాయ మార్కెట్లలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా తూకాలలో మోసాలతో రైతాంగం నష్టపోతుందని మార్కెట్ అధికారులపై తనిఖీ నిర్వహించాలని కోరారు. గత సంవత్సరం వరి పండించిన రైతులకు ప్రభుత్వం ఇస్తానన్న క్వింటాలుకు 500 బోనస్ నేటికీ చెల్లించలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 35 వేల నష్టపరిహారం చెల్లించాలని లేదంటే రైతాంగం మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ మండల నాయకులు కురసం రంగన్న ఈక బిక్షం జోగ రామయ్య పూనేమ్ రవికుమార్. మూతి రమేష్ పులుసు బాలకృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ బి.ఆర్ గబాయ్ పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి..

● ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ..

మేడ్చల్ , మల్కాజిగిరి: జన సముద్రం న్యూస్



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గబాయ్ జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ నాయకులు ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు రామచందర్ మాదిగలు అన్నారు. గతవారం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మల్కాజిగిరి తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నాను నిర్వహించారు. నిరసన సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షపడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని అందుకు సుప్రీంకోర్టు ప్రజాసామిక వాదులుగా గుర్తించబడ్డా సీనియర్ జడ్జితో విచారణ చేయించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.సీజే దళితుడు అయినందువలనే ఈ దాడి జరిగిందని సీజే పై దాడులు జరుగుతుంటే మిగతా దళితుల పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. వెంటనే ఈ చర్య పై కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ నాయకులు ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ,ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్,వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్,పి ఎ శ్రీనివాస్, కే ప్రసాద్, గిరిబాబు, కుమార్, లక్ష్మీ రజిత,సురేష్,మోజెస్, నల్ల కుమార్, శివ, కనకరాజు లక్ష్మణ్, స్వామి, మధు, వంశీ, మల్లికార్జున్, నరసింహ, ఆర్ పి ఎస్, విహెచ్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి నుండి గ్రూప్ 2 ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ స్థాయికి కోట అరుణ్ కుమార్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 17



కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ కి చెందిన కోట అరుణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి నుండి గ్రూప్ 2 ద్వారాఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం సాధించడంతో పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోట అరుణ్ కుమార్ బాల్య ,విద్యాభ్యాసం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్వతి విద్యాపీఠం,శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం, జమ్మికుంటలో కొనసాగింది . తదనంతరం ఉన్నత విద్యాభ్యాసం , బి.టెక్ పూర్తి చేసి,పోటీపరీక్షలకు సన్నదం అయి మొదటగా 2018 లో వెలువడిన పంచాయతీ కార్యదర్శి ఫలితాల్లో ఉద్యోగం సాధించారు. ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి,మళ్ళీ 2020 లో నుండి ప్రిపరేషన్ సాగిస్తూ ఈ మధ్యలో వెలువడిన గ్రూప్ 2 లో 161 ర్యాంక్ తో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా,గ్రూప్ 3 లో 468 ర్యాంక్ తో,గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగాలు సాధించారు.గ్రూప్ 1 లో ప్రిలిమినరీ అర్హత సాధించినప్పటికీ,మెయిన్స్ లో ఆశించిన ఫలితాలు రాలేదు. రానున్న రోజుల్లో గ్రూప్1,సివిల్స్ లో ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా కోట అరుణ్ కుమార్ కృషి చేస్తున్నారు. ఈ విజయం సాధించడంలో నా తల్లిదండ్రులు,నా కుటుంబ సభ్యులు,శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంట లో అలవర్చినక్రమశిక్షణ,దేశభక్తితో,సమాజానికి సేవ చేయాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు కొనసాగుతున్నానని కోట అరుణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# బిసి కు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

● 18న బీసీ జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు

● భూక్య సంతోష్ నాయక్

● లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్)

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.17) జనసముద్రం న్యూస్



యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ.. ఈనెల 18 నాడు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో,బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై 18న బీసీల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీల బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కేల అందరూ ఐక్యతతో ముందుకు రావాలని తెలియజేశారు. దేశంలో, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, అభివృద్ధి చెందినప్పుడే అది సంపూర్ణ అభివృద్ధి అంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్,జివిఎస్ జిల్లా నాయకులు అరుణ్, ఎల్ హెచ్ పి ఎస్ బి ఎన్ ఆర్ అధ్యక్షులు కృష్ణ,టికెపి అధ్యక్షులు రమేష్,గోవా బిఎంఆర్ దేవేందర్,ఎల్ హెచ్ పి ఎస్ భాస్కర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ బంద్ విజయవంతం చేయాలి.

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



బీసీ ఐక్యవేదిక రాష్ట్ర పిలుపు మేరకు శనివారం నిర్వహించ తలపెట్టిన బీసీ బంద్ ఆమనగల్ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించి పట్టణ బంద్ కొనసాగించాలని ఆమనగల్ బీసీ ఐక్యవేదిక కోరింది. హొటల్లు , పెట్రోల్ బంకులు, సినిమా హాలు, విద్యాసంస్థలు, వర్తక ,వాణిజ్య సంస్థలు, చిరు వ్యాపారులు బందులో పాల్గొనాలని వార్ కోరారు. శనివారం స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక సమావేశమై బీసీ రాష్ట్ర బంద్ నిర్వహణ తీరుపై చర్చించి పలు తీర్మానాలను చేశారు.

# నూతన వస్త్ర, ఫల, పుష్పాలంకరణ కార్యక్రమం లో చిన్నారిని శ్రీ నీ ఆశీర్వదించిన ప్రముఖులు

జనసముద్రం న్యూస్ 17 అక్టోబర్

ఎల్కతుర్తి మండలం



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమానికి ఎల్కతుర్తి మండల మార్కెట్ చైర్మన్ సుకినే సంతాజి కూతురు అల్లుడు, శ్రీ బుస్సారీ అశ్విని - శివాజీ ల ప్రథమ పుత్రిక మను శ్రీ కి నూతన వస్త్ర, ఫల,పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన. మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వేంకటేశ్వర్లు,తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల హింగే భాస్కర్, మోటే చిరంజీవి, సుకినే సుధాకర్, హింగే రవీందర్, కదం రాములు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కౌడగాని రాంబాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.17) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరలాను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకులు ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాల ను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అక్టోబర్.17 నాడు 171 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# బీసీలకు రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చి 42 శాతం రిజర్వేషన్ పెంచాలి

● బిజెపి పార్టీ ద్వంద వైఖరి వీడాలి.

● సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి అశోక్

జన సముద్రం న్యూస్ 17 అక్టోబర్ బిజినపల్లి .



బిజినపల్లి మండల కేంద్రంలో బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ గవర్నర్కు పంపిస్తే ఆమోదం తెలపకుండా నిర్లక్ష్యం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. ఆరు నెలల కింద రాష్ట్రపతి గారికి కూడా పంపిస్తే ఆ ఫైల్ ని తొక్కి పెట్టారని దీనికి కారణం కేంద్ర బీజేపీ ప్రభుత్వమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ అన్నారు. బిజినాపల్లి మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ కల్పించాలని పూలే అంబేద్కర్ చివరస్త వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. రిజర్వేషన్ పై అఖిలపక్ష పార్టీలతో సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి హనుమంతు సత్యనారాయణ శ్రీశైలం కృష్ణయ్య రాజు రమేష్ తదితరులు ఉన్నారు.

# రేపటి బిసి బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్



మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రేపు బీసీ సంఘాల బందులో పాల్గొని విజయవంతం చేయాలి సూరం శెట్టి కిషోర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, బిజెపి పార్టీ నిరంకుశ వైఖరికి నిరసనగా బిసి సంఘాలు రేపు తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపునిచ్చారు. రేపటి తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ తరపున గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు సంపూర్ణ మద్దతు తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# అధిక వడ్డీ స్కామ్ కేసులో బాలాజీ నాయక్ అనుచరుల అరెస్టఅరెస్ట్

● వడ్డీ వ్యాపారి బాలాజీ నాయక్ బాధితులు ఎవరు అధైర్యపడవద్దు :ఏ ఎస్పీ మౌనిక



నల్గొండ జిల్లాలో అధిక వడ్డీ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అధిక వడ్డీ వ్యాపారి బాలాజీ నాయక్ బాధితులు ఎవరు అధైర్య పడవద్దని ఏ ఎస్పీ. మౌనిక తెలిపారు.అధిక వడ్డీలకు పాల్పడిన బాలాజీ నాయక్ మూఠా ముఖ్య అనుచరులు. . ఏజెంట్లైన. చిరంజీవి. రమేష్. వినోద్. సురేష్.లను అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు ఏఎస్పీ మౌనిక తెలిపారు. బాలాజీ నాయక్ ముఖ్య అనుచరుల నుంచి విలువైన ఆస్తులను ఇప్పటికే జప్తు చేసి సీజ్ చేసినట్లు ఏ ఎస్పీ మౌనిక.తెలిపారు బాధితులు అధైర్య పడవద్దు అని ఒత్తిడికి లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. బాలాజీ నాయక్ అతని అనుచరుల దగ్గర నుంచి 6.70 కోట్ల విలువగల బంగారం. కార్లు.డాక్యుమెంట్లు. సీజ్ చేశామని తెలిపారు.బాధితులు తమ పత్రాలతో.గుడిపల్లి.పోలీస్ స్టేషన్. లో ఫిర్యాదు చేయాలని కోర్టు ద్వారా న్యాయం జరుగుతుందని ఎస్పీ మౌనిక బాధితులకు.హామీ ఇచ్చారు.

# వాహనాల తనిఖీ నిర్వహించిన సీఐ బాలస్వామి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (అక్టోబర్.17) జనసముద్రం న్యూస్



ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డి గూడ వద్ద సీఐ బాలస్వామి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ బాలస్వామి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన పేపర్లు తమ వద్ద ఫోన్లో గాని,పేపర్ రూపంలో గానీ తమ వద్ద ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై హీన,హెడ్ కానిస్టేబుల్ మధు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మీడియాపై దాడి అంటే... భావ ప్రకటన స్వేచ్ఛ పై దాడి

**● ఆంధ్ర సరిహద్దు మధిరలో మారుమోగిన నిరసన గళం.**

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...**

సాక్షి ఎడిటర్ పై పెట్టిన అక్రమ కేసులను ఖండిస్తూ మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, జర్నలిస్టులు. మధిర : ప్రభుత్వాలు మీడియాపై అక్రమ కేసులు పెట్టి దాడి చేయడం అంటే బావ ప్రకటన స్వేచ్ఛ పై దాడేనని వివిధ రాజకీయ పార్టీల నాయకులు మడిపల్లి గోపాలరావు, బెజవాడ రవిబాబు, చిత్తారు నాగేశ్వరరావు, మిరియాల రమణ గుప్తా, తూమాటి నవీన్ రెడ్డి, కుంచం కృష్ణారావు, ఎన్ గోవింద్ తదితరులు పేర్కొన్నారు. సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, నిర్బంధ విచారణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు వివిధ చానళ్లు, పత్రిక విలేకరుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు, చానళ్లపై కేసులు



పెట్టడం అంటే భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమేనన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు చేస్తున్న తప్పిదాలను ఎత్తి చూపడమే మీడియా బాధ్యతని అటువంటి మీడియాపై తమకు వ్యతిరేక వార్తలు రాస్తున్నారని ప్రభుత్వాలు కేసు పెట్టడం గర్హనీయమన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజా సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని వెలికి తీయడమే మీడియా పని అని అటువంటి మీడియాపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధ విచారణను చేపట్టడం ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా మీడియాపై అనేక రకాలుగా దాడులు జరుగుతున్నాయని ఇటువంటి దాడులు జరగకుండా పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాల దేనన్నారు. సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న మధిర నియోజకవర్గ కేంద్రంలో సాక్షి పై పెట్టిన కేసులను నిరసిస్తూ చేసిన ఆందోళన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ భాను ప్రకాష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మందా సైదులు, పడకంటి మురళి, బిజెపి నాయకులు శిలివేరు సాంబశివరావు, పాపట్ల రమేష్, సుమంత్, బి ఆర్ ఎస్ నాయకులు అరిగె శ్రీనివాసరావు, వై వి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు మునుగోటి వెంకటేశ్వరరావు, తలుపుల వెంకటేశ్వర్లు, సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, తల్లపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాధవరపు నాగేశ్వరరావు ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు ఎమ్మార్పీఎస్ నాయకులు కనకపుడి శ్రీను మేకల రాజా కూరపాటి సురేష్, వివిధ పత్రికల, ఛానళ్ళ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# బి సి జే ఏ సి ఆధ్వర్యంలో రేపు బందుకు పిలుపు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17**



మల్కాజిగిరి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు బిసి ఐక్య కార్యాచరణ కమిటీ బిసి జే ఏ సి ఆధ్వర్యంలో రేపు తలపెట్టిన బందును మల్కాజిగిరి లో అన్ని బిసి సంఘాలు, అన్ని పార్టీల బిసి నాయకులు, బహుజనులు అందరు విజయవంతం చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్ మరియు బహుజన కులాల చైతన్య వేదికను ఏర్పాటు చేసిన వగ్గు చంద్రశేఖర్ రావు

# ఎక్సైజ్ సురక్ష యాప్‌తో గుట్టు రట్టు”



మద్యం విక్రయాల్లో పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో “ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్” ను ప్రజల కోసం అందుబాటులోకి తెచ్చామని ఎక్సైజ్ సీఐ జీ.వి. ప్రసాద్ రెడ్డి తెలిపారు. తోటపల్లి గూడూరు ఇందుకూరుపేట మండలలో మద్యం దుకాణాలపై ఉన్న అపోహలను తొలగించడానికి ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ప్రజలు కొనుగోలు చేసే ప్రతి మద్యం బాటిల్‌పై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అది నిజమైనదా లేదా నకిలీదా అనేది వెంటనే తెలుసుకోవచ్చన్నారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా “%ఘ్రా జుఇఎఅంవ ాబతీఘుఎంష్ట్రు%” అని సెర్చ్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వివరించారు. కల్తీ మద్యం, సారాయి వంటి అక్రమ చర్యలను అరికట్టడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. అక్రమంగా మద్యం విక్రయాలు జరిగితే 9440902526 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఫిర్యాదు అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# భద్రాద్రిలో జరిగిన భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం,

**● తెలంగాణలో సంఘటన్ సృజన్ అభియాన్ బృహత్తర కార్యక్రమాలు**

**● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య గారి అధ్యక్షతన భద్రాద్రిలో జరిగిన సమావేశం,**

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17 బ్యూరోచి టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం, ములుగు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఏఐసీసీ పరిశీలకుడైన జాన్సన్ అబ్రహాం సమావేశం సందర్భంగా ప్రెస్ వారితో మాట్లాడారు. ఏఐసీసీ పరిశీలకుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్టోబర్ 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు శిబిరం ఏర్పాటు చేశారు, దీనిలో భాగంగా శుక్రవారం భద్రాచలం పట్టణం లో భద్రాచలం నియోజకవర్గం సమావేశం



నిర్వహించడం జరిగింది, పరిశీలకుడు ప్రస్తుత మరియు మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ డీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ మరియు పీసీసీ ప్రతినిధులు, పీసీసీ ప్రస్తుత మరియు మాజీ పదాధికారులు, స్థానిక సంస్థల ప్రస్తుత మరియు మాజీ సభ్యులు, అన్ని విభాగాల సంస్థల అధ్యక్షులు మరియు సభ్యులు, విభాగాధిపతులు, పౌర సమాజ ప్రతినిధులు మరియు జిల్లాలోని ప్రముఖ పౌరులతో ఏఐసీసీ పరిశీలకులైన జాన్సన్ అబ్రహంభేటీ అవుతున్నారు. డీసీసీ అధ్యక్ష పదవికి అర్హులైన అభ్యర్థులను వ్యక్తిగతంగా ఇంటర్వ్యూ చేస్తున్నారు, అదేవిధంగా జిల్లా నాయకత్వం మరియు నియోజకవర్గ నాయకత్వం నుండి వారు ప్రపోజ్ చేస్తున్న అభ్యర్థుల కొరకు ప్రపోసర్ ఫామ్స్ ను తీసుకోవడం జరిగింది. సంఘటన్ సృజన్ అభియాన్ గురించి పరిశీలకులు జాన్సన్ అబ్రహాం మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశం తరువాత దేశవ్యాప్తంగా పార్టీ పునర్‌నిర్మాణం మరియు బలోపేతం కోసం “సంఘటన్ సృజన్ అభియాన్” కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం సమర్థవంతమైన జిల్లా కాంగ్రెస్ కమిటీలను బలపరచడం, బాధ్యతాయుతమైన మరియు ప్రజలకు చేరువైన పార్టీ నిర్మాణాన్ని సృష్టించడం. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎంపిక, నియామకం, అధికారాలు మరియు బాధ్యతలలో సంస్కరణల ద్వారా మేము కేవలం ప్రతీకాత్మక నాయకత్వం నుంచి కృషి చేసే, సమర్పిత నాయకత్వం వైపు అడుగులు వేస్తున్నామని పరిశీలకుడు తెలిపారు. పరిశీలకులు పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ నాయకులు మరియు పౌర సమాజ ప్రతినిధులతో విస్తృతంగా సంప్రదింపులు జరిపి ఉత్తమ నాయక ఎంపిక గురించి కృషి జరుగుతోందని తెలిపారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆధునాతన వైద్య పరికరాల ప్రారంభం

**● పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హామీ**



మండలంలోని ఇందుకూరుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం ఆధునాతన వైద్య పరికరాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ పరికరాలను రెడ్డి ల్యాబ్ అధినేత ప్రసాద్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రసాద్ రెడ్డి ధాత్రుత్వాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సేవల ద్వారా పేద ప్రజలు అనేక రోగాల బారినుండి బయటపడే అవకాశం ఉందన్నారు. త్వరలో “విపిర్ నేత్ర” పేరుతో పేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లు చేయిస్తామని వెల్లడించారు.

# హసీష్ ఆయిల్ ను సరఫరా చేస్తున్న ముఠా గుట్టు రట్టు రాచకొండ పోలీసుల అదుపులో నిందితులు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17**

మల్కాజిగిరి ఎస్.ఓ.టి (స్పెషల్ ఆపరేషన్ టీం) అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా గట్కేషర్ పోలీసులతో కలిసి నిర్వహించిన సోదాల్లో కోటిన్నర రూపాయల విలువైన హసీష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్న అంతర రాష్ట్ర మాదకద్రవ్య ముఠాను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం, అరెస్టు చేసినవారు ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా




రాష్ట్రాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు. వీరు ఒక ముఠాగా ఏర్పడి హసీష్ ఆయిల్‌ను ఒడిశా నుంచి హైదరాబాద్‌కు తీసుకువచ్చి అమ్ముతూ డబ్బు సంపాదించేవారు. వీరితో పాటు ఒక మైనర్ బాలుడు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారివద్ద నుంచి పోలీసులు మొత్తం 5.1 కిలోల హసీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు, దీని విలువ సుమారు రూ.1.5 కోట్లుగా ఉంటుందని తెలిపారు. రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ ు “మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఇలాంటి నేరాల్లో పాల్గొన్నవారిని కఠినంగా శిక్షిస్తాం. ప్రజలు కూడా ఈ తరహా కార్యకలాపాలపై సమాచారం అందిస్తే, సమాజం మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంటుంది” అని తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి ఏం ఈ ఓ



ఉదయగిరి మండల విద్యాధికారి టి శ్రీనివాసులు శుక్రవారం గండి పాలెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏం ఈ ఓ 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని తెలియజేశారు. పదవ తరగతి యందు చదువు విషయాలలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఉండాలని విద్యార్థులు ఏ విషయంలో అయితే వెనకబడ్డారో ఆ విషయం పై ఉపాధ్యాయుడు ప్రత్యేక దృష్టి పెట్టి వారు కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు తరగతి గదులలో లైటింగ్ బెంచీలు తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఉన్నతంగా ఉండే విధంగా చూడాలని తెలియజేశారు. తదుపరి పాఠశాల యొక్క అన్ని రికార్డులు రిజిస్టర్ లను పరిశీలిస్తూ రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉండే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ రవీంద్ర పాల్గొన్నారు

# మొక్కుబడిగా మండల సమావేశం

ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధిపై చర్చించేందుకు అవకాశమున్నా తూతూమంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జి. వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.. 24 మంది సర్పంచులకు గాను, ఒక్కరే సమావేశానికి హాజరుకాగా 23 మంది గైర్హాజరయ్యారు. 9 మంది ఎంపీటీసీలకుగాను, 5 మంది హాజరుకాగా, 3 గైర్హాజరయ్యారు. పలు శాఖల అధికారులు సైతం గైర్హాజరయ్యారు. పలుశాఖల అధికారులు తమ ప్రగతి




నివేదికలను చదివి వినిపించారు. సభ్యులు ఎవరూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకు రాలేదు. దీంతో సమావేశం గంటన్నరలో ముగిసింది. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో రమణారెడ్డి జడ్పిటిసి రావిళ్ళ నాగేంద్ర, సొసైటీ చైర్మన్ గుర్రం గోపి, వైస్ ఎంపీపీ సిహెచ్ మధు, డి. మధు,, ఏపీఓ అజాం ఖాన్, సీనియర్ సహాయకులు వెంకటాద్రి, సర్పంచ్ దిలీప్ కుమార్ ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెంకన్నపాలెం ఉచిత వైద్య శిబిరానికి ప్రజల తాకిడి



మండలంలోని కోడూరు పిహెచ్సి పరిధి వెంకన్నపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు విశేషంగా హాజరయ్యారు. సుమారుగా 250 మంది రోగులు వివిధ వ్యాధులపై పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనల మేరకు మందులు పొందారు. డాక్టర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి, దోమల పెరుగుదల నివారించాలి, తాగునీరు మరిగించి తాగాలి” అని సూచించారు. ప్రజల ఆరోగ్య రక్షణలో అందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో స్థానిక తెలుగుదేశం నేతలు చింతా సీతారామయ్య, చింతా సుమన్,చింతా చిరంజీవి పిహెచ్సి వైద్యులు, సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజలకు సేవలు అందించారు. గ్రామ ప్రజలు వైద్య సేవలను అభినందిస్తూ, ఇలాంటి శిబిరాలు తరచుగా నిర్వహించాలని కోరుకున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,అక్టోబర్ 18.2025

# ఎల్టీఆర్,నాల చట్టాల్ని ఉల్లంఘించారు:ఆదివాసీపార్టీ,ఆదివాసీ జెఏసి



జనసముద్రంన్యూస్.అక్టోబర్ తేది 17

అల్లూరిజిల్లా,,కొయ్యూరులో ఎల్టీఆర్,నాల చట్టాల్ని ఉల్లంఘించారని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు స్పష్టం చేసారు.

కొయ్యూరు మండలం,కొయ్యూరు గ్రామంలోకి వలస వచ్చి నివాసం ఏర్పాటు చేసుకున్న గిరిజనేతరుడైనా కాపు కులస్తుడు మేడిబోయిన భద్రరావు కొయ్యూరు గ్రామంలో గల చక్రమాన్యాన్ని (గ్రామంలో వండ్రంగికి బహుమానంగా ఇచ్చే భూమి)ఆక్రమించి తన అల్లుడు ఆదివాసీ అయినా ఉపాధ్యాయుడు ఉల్లి నాగరాజుకు కట్నంగా (బహుమానంగా) లేదా కూతురికి పసుపు కుంకుమగా ఇవ్వడం జరిగిందని కొయ్యూరు గ్రామానికి చెందిన వంజరి శంకురమ్మ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడంతో కొయ్యూరు తహాశీల్దార్ కు విచారణ జరపాలని ఆదేశించారు.కొయ్యూరు డిప్యూటి తహాశీల్దార్ కుమార్ స్వామి విచారణ జరుపుతున్న సమయంలో నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఫిర్యాదురాలు వంజరి శంకురమ్మ మాట్లాడుతూ వేప సత్యనారాయణ అనే బ్రహ్మం (వడ్రంగి)కొయ్యూరు గ్రామంలో రైతులకు కావాల్సిన నాగల్లు,వ్యవసాయ పనిముట్లు,గృహాలకు కావాల్సిన తలుపులు,కిటికీలు వంటివి చేసేవాడని,వాటికి బహుమానంగా ఆ బ్రహ్మంనికి పల్లం భూమి 2.25 ఎకరాలు, మెట్టు భూమి 0.22 సెంట్లు ఇవ్వడం జరిగిందని చెప్పడం జరిగింది.మేడబోయిన భద్రరావు కుమారులు చక్రధరావు,వీర వెంకట సత్యనారాయణలు మాట్లాడుతూ గిరిజనేతరుడైనా వేప సత్యనారాయణ అనే వ్యక్తి బ్రహ్మం కాదని బ్రాహ్మణుడని,ఆయన దగ్గర 1965లో కొనుక్కున్నామని,చక్రమాన్యం కాదని,చక్రధరావు భూమి కనుక చక్రమాన్యం అంటున్నారని,ఆ భూమిని మా చెల్లిని పెళ్లి చేసుకున్న గిరిజనుడైనా ఉపాధ్యాయుడు ఉల్లి నాగరాజుకు కట్నంగా ఇవ్వడం జరిగిందని, కులం కూడా చూడకుండా మా చెల్లిని ఇచ్చామని వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు.ఉల్లి నాగరాజు మాట్లాడుతూ మా మామ గారు నాకు 2004లో కట్నంగా ఇచ్చారని,2010 అక్టోబర్ 17 వ తారీఖున నా పేరు మీద పట్టా వచ్చిందని,నేను గిరిజనుడ్ని కనుక ఆ భూమిని సాగు చేసుకోవడానికి అర్హుడునని అన్నాడు. డిప్యూటీ తహాశీల్దార్ మాట్లాడుతూ నెం 3 అడంగల్ లో 1975 అక్టోబర్ 1 వ తారీఖున సర్వే నెం 88-1లో గిరిజనేతరుడైనా మద్దికొండ జోగిరాజు పేరు మీద 1.83 ఎకరాలు,సర్వే నెం 31-3, 32-3 లలో గిరిజనేతరుడైనా వేప సత్యనారాయణ పేరు మీద పల్లం భూమి 2.25 ఎకరాలు,మెట్టు భూమి 22 సెంట్లు ఉండగా, వేప సత్యనారాయణ భూమికి మేడిబోయినా చక్రధరావు సాగుదారుడిగా 1994-95లలో పసలు 1404 గా నెం3 అడంగల్ లో నమోదయ్యిందని,మద్దికొండ జోగిరాజు,వేప సత్యనారాయణల భూమి 2010 అక్టోబర్ 17 వ తారీఖున మేడిబోయిన భద్రరావు అల్లుడైనా ఉల్లి నాగరాజు పేరు మీద పట్టా వచ్చిందని చెప్పడం జరిగింది.ఈ పంట భూమిని నాలా చట్టంకు వ్యతిరేకంగా ప్లాట్స్ గా వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని గ్రామస్తులు చెప్పడం జరిగింది.రికార్డ్ లలో ఉన్న విషయాన్ని వివరిస్తూ సబ్ కలెక్టర్,కలెక్టర్ కు ఎండార్స్ చేస్తామని, పిర్యదురాలుకు కూడా ఎండార్స్ మెంట్ ఇస్తామని డిప్యూటీ తహాశీల్దార్ చెప్పారు.

గిరిజనేతరడైనా మేడిబోయిన భద్రరావు,అతని కుమారులుచక్రధరావు,వీరవెంకటసత్యనారాయణలు భూబదాలయింపు నిషేధ చట్టాన్ని ఉల్లంఘించి, ఆదివాసీ అయినా ఉపాధ్యాయుడు ఉల్లి నాగరాజు పేరుమీద పట్టా తెప్పించి నాల చట్టంకు వ్యతిరేకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని,పేరుకే ఉల్లి నాగరాజు కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారం మొత్తం ఆయన బావలే చేస్తున్నారని అన్నారు.కొయ్యూరులో చాలా మంది ఇలాగే చేస్తున్నారని మేడిబోయిన భద్రరావు, సత్యనారాయణలు అక్రమ దారుల పేర్లు చెప్పారు.భూబదాలయింపు నిషేధ చట్టాన్ని,నాలా చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని,ఆ భూమిని వారి దగ్గర నుండి వెనక్కి తీసుకుని గ్రామానికి ఒప్పచెప్పాలని పిర్యాదురాలు, జెఏసి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకులు నర్సి పాపారావు, పాడి లోవరాజు, బూరుగులవెంకటరావుపెద్దఎత్తున కొయ్యూరు, రాజేంద్రపాలెం,దొడ్డవరం,చింతమానిపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి.

## ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య..

దామరచర్ల మండలం.

అక్టోబర్ 18.(జనసముద్రం న్యూస్):

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య డిమాండ్ చేశారు,ఇట్టి విషయమై మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీసులో వినతిపత్రం అందచేసి వారు మాట్లాడుతూ అక్టోబర్ 7వ తారీఖున భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడడం అనాగరికమైందని ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదని ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి



గురిచేసిందని దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారని అన్నారు, దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడంకొన్నిఆధిపత్యశక్తులుజీర్ణించుకోలేకపోతున్నా యని అందుకే అహంపూరితమైన దాడులకు తెగబడుతున్నారని దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో విచారణ చేయించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టి దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి దాడి వెనుక ఉన్న వ్యక్తులకు కూడాశిక్షలుపడేలాసమగ్రమైనదర్యాప్తు జరిపించాలని అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు కొమ్ము దాసు మాదిగ,ఎంఆర్ పిఎస్ మండల ఇన్చార్జి గద్దల సత్యం మాదిగ,బీసీ నాయకులు యర్రమాద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంద్ కు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయండి

## పిలుపునిచ్చిన మండల బీసీ నాయకులు



దామరచర్ల మండలం.

అక్టోబర్ 18.(జనసముద్రం న్యూస్):

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను రాకుండా అడ్డుకుంటున్న కుట్రలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ అధ్యక్షతన అఖిల పార్టీల నాయకులతో మరియు బిసి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు,అనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు విద్యా,ఉద్యోగ అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్లను రాకుండా కుట్టలు చేయడం సరికాదని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించే దిశగా బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు జరిగే బంద్ ను బీసీ,ఎస్సీ,ఎస్టీ కుల సంఘాల మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకుల మద్దతుతో పిలుపునిస్తున్నామని విద్యా సంస్థలు,వ్యాపార వాణిజ్య సముదాయాలు,పెట్రోల్ బంకులు,సినిమా ధియేటర్లు,ట్రాన్స్ పోర్ట్ వాహనాలు మరియు ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించి శాంతియుతంగా జరిగే బంద్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి బీసీల వానిని గల్లీ నుంచి ఢిల్లీ దాకా వినిపించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొర్ర నాగు నాయక్,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్,తాజా మాజీ సర్పంచ్ బంటు కిరణ్,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ మోహన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొమ్ము దాసు,ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ,జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు బైరం గురవయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి బైరం దయానంద్,బిసి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగాల వెంకటేశ్వర్లు గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండ లక్ష్మణ్ గౌడ్,బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు యర్రమాద కుమార్,టీవీ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రూపవత్ శివ చరణ్,కుర్రనాగరాజుయాదవ్,కానసానివిజయ్,మన్నెం నాగయ్య,షేక్ సుభాని,మంజుల శ్రీకాంత్,ధనాల నాగరాజు,సాయంనాగరాజుతదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మండల స్థాయి 17అండర్ వాలీ బాల్ ఆటలు ప్రారంభం

కుందుర్పి, అక్టోబరు 17,జన సముద్రం న్యూస్:

మండల కేంద్రంలోని కుందుర్తి లో శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రటరీ భాను మూర్తి ఆదేశాల మేరకు మండల స్థాయి అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి.

2025-26 విద్య సంవత్సరానికి కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల బాల,బాలికల అండర్ -17 వాలీబాల్ మండల స్థాయి సెలెక్షన్స్ ఈనెల 17న న అట్ట హాసంగా ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమంలో 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు హాజరుయ్యారు. ఎనిమిది పాఠశాల నుండి ప్రతిభా కనబరిచిన 12 మంది విద్యార్థులను అండర్ 17 డివిజనల్ స్థాయికి ఎన్నికైనట్లుఉన్నతపాఠశాలవ్యాయామఉపాధ్యాయులు వీరేష్ తెలిపారు.



ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , గోపిచంద్ ,ముఖ్య అతధులుగా ,కుందుర్పి మండల విద్యశాఖాధికారి,తిప్పేస్వామిసీనియర్ఉపాధ్యాయులు , కె.కృష్ణమూర్తి, మండల యస్,జి,యప్,



కో ఆర్డినేటర్ ,వీరేష్, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్,మంజునాథ,అఖిల్,రేణుక,పద్మావతి, హరీష్, పరమేష్, శ్రీనివాసులు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసారు.



# తమ్మిలేరుపై హైలెవెల్ కాజ్వే కోసం సీఎంకు వినతి

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 17

చింతలపూడి, చాట్రాయి మండలాల మధ్య తమ్మిలేరు నదిపై శివపురం-చిన్నంపేట గ్రామాల వద్ద హైలెవెల్ కాజ్వే నిర్మాణానికి అనుమతి ఇప్పించాలని తెలుగు రైతు ఏలూరు జిల్లా అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావుకు సీఎం చంద్రబాబుకి వినతిపత్రం ఇచ్చారు. హైలెవల్ బ్రిడ్జి, ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారం కోసం మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలతో సహా సీఎంను కోరినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు.

# సిపిఆర్ తో హృదయ శ్వాస కోశ పునర్జీవనం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

(జనసముద్రం) (రాజుపాలెం):

మండలం కోట నెమలిపురి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సి పి ఆర్ పైన శిక్షణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఇది ఎవరైనా శ్వాస తీసుకోవడం తేడా హృదయ స్పందన ఆగిపోయి నప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను కాపాడే ప్రక్రియ అని తెలియపరిచి సిపిఆర్ అనగా సి కార్డియో గుండెకు సంబంధించినది. పి పల్మనరీ ఊపిరితిత్తులకు సంబంధించినది.ఆర్ రిసషిటేషన్ పునరుద్ధరణ లేదా తిరిగి బ్రతికించడం అని తెలియపరిచి అక్కడి వారందరిచే ప్రతిజ్ఞ చేయించి సిపిఆర్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశాలు సుజాత ఆయుష్ సిబ్బంది లక్ష్మినారాయణ యోగా టీచర్ వెంకటరమణ గ్రామ పెద్దలు మారతమ్మ అలేఖ్య ఎస్తేరు రాణి తిరుపతయ్య పాల్గొన్నారు ఈ శిక్షణ కార్యక్రమం ఈ వారం రోజులు ప్రతి గ్రామంలో ఉంటుందని డాక్టర్ ఆర్శ్రీనివాస్ప్రభుత్వఆయుష్వైద్యాధికారితెలియపరిచారు

# బీసీ బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు..

## సిపియం పార్టీ మండల నాయకులు.



దామరచర్ల మండలం.అక్టోబర్ 17.(జనసముద్రం న్యూస్):

రాష్ట్రంలో బిసి సంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్ కు సిపియం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సిపిఎం పార్టీ మండల నాయకులు అన్నారు,ఇట్టి విషయమై మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలపకుండా రాష్ట్రపతికి పంపకుండా కాలయాపన చేయడం చాలా బాధాకరమని గవర్నర్,రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉండడం వలన బీసీలకు చాలా అన్యాయం జరుగుతుందని అలా కాకుండా పార్లమెంట్ లో ఆమోదం తెలిపి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాలని అలా చేయకుండా బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా బిసి రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా పోరాటాలు చేయాలని రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీలుగా కొనసాగుతున్న రాజకీయ ప్రతినిధులు కేంద్రంలో ఉన్న మంత్రులపై ఒత్తిడి చేసి 42 శాతం రిజర్వేషన్ లను సాధించాలని బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరుగు బంద్ కు పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపా నాయక్,బైరం దయానంద్,శ్రీను,వెంకటయ్య,దుర్గయ్య,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి మార్కెట్ యార్డ్ సమీపములో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 17

ఏలూరు.ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మార్కెట్ యార్డ్ సమీపములో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , తిగుళ్ల రాంబాబు వద్ద నుండి (1) లీటరు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , అతని పై కేసు నమోదు చేయడమైనది!





అలాగే ఈ రోజు చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని పలు మద్యం షాపులను మరియు ఒక రెస్టారెంట్ అండ్ బార్ లో ప్రభుత్వము ప్రవేశ పెట్టిన సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్స్ ను స్కాన్ చేసి సేల్ చేయవలసినదిగా మరియు ఎక్సైజ్ షాపు మరియు బార్ రూల్స్ లను తప్పనిసరిగా పాటించవలసినదిగా, సూచించడమైనది!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ.అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

# జడ్పీ హైస్కూల్ ఎదుట చికెన్ షాప్ తొలగించారు

## పాడేరుపీఓ తిరుమణి శ్రీపూజ తహసీల్దార్ఆదేశాలు మేరకు





జనసముద్రంన్యూస్,అక్టోబర్ తేది 17

కొయ్యురుమండలం అల్లూరి జిల్లా కొయ్యురు పంచాయతీ జడ్పీహైస్కూల్ ఎదుట ఉన్న చికెన్ కొట్టు తొలగించాలి అని స్కూల్ పిల్లలు యొక్క తల్లీ తండ్రులుపిర్యాదుమేరకుపీఓ, మండలతహసీల్దార్ ఆదేశాలమేరకుకొయ్యురు వీఆర్వో,స్వరూపు కొయ్యురు హైస్కూల్ ఎదుట ఉన్న చికెన్ కొట్టు తొలగించడం జరిగింది. చికెన్ యజమాని ఆడపిల్లలతో ఆసభ్యముగా ప్రవర్తించటం పిల్లలు తల్లీ తండ్రులు పిర్యాదు చేయటం వలనఆ స్థలం నుండి మరల చుట్టూ ప్రక్కన ఎక్కడ నివచించకుండా వెళ్లి పోవాలని పిల్లలతల్లీ తండ్రులుడిమాండ్ చేయటం జరిగింది.పిల్లలు తల్లీతండ్రులు సంతోషం వ్యక్తం చేశారు పీ ఓ,, తహసీల్దార్ కి స్థానిక వీఆర్వో స్వరూపు కి ధన్యవాదములు తెలియ జేశారు.

# ఒంటిమిట్ట పీహెచ్సీ సిబ్బందిచే నల్ల బ్యాడ్జీలతో సంఘీభావ నిరసన

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 17:

గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న వైద్యులకు ఇన్సెంటివ్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో ఇటీవల చేపట్టిన నిరసనకు రాష్ట్రవ్యాప్తంగా మద్దతు వెల్లువెత్తుతోంది. ఇందులో భాగంగా లిశుక్రవారం ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లో వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం ప్రకటించారు వైద్య బృందం ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు ప్రస్తుత 15 శాతం ఇన్సెంటివ్‌ను 20 శాతానికి పెంచాలని, అలాగే ఉద్యోగ భద్రత, వనరుల సరఫరా వంటి సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలని కోరుతోంది విజయవాడలోని




ఉద్యమానికి సంఘీభావంగా ఒంటిమిట్ట పీహెచ్సీ సిబ్బంది చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. వైద్యుల సమస్యలు సాధారణ ప్రజల ఆరోగ్య సేవలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, ప్రభుత్వాన్ని తక్షణ చర్యలకు ఆహ్వానిస్తున్నామని వారు స్పష్టం చేశారు వైద్య సేవల ప్రాధాన్యతను గుర్తించి, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బందికి తగిన గుర్తింపు ఇవ్వాలని, ప్రభుత్వ లక్ష్యాలు చేరుకోవాలంటే ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ బలపడాల్సిందే అని వారు హితవు పలికారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ఉత్తమ అవార్డు గ్రహీతకు సిద్దేశ్వరకు ఘన సన్మానం



కుందుర్పి, ఆక్టోబరు ,17,జన సముద్రం న్యూస్:

మండల కేంద్రమైన కుందుర్పిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ లో శుక్రవారం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందిన కంబదూరు మండల కేంద్రమైన యంపి,పి,యస్, మెయిన్లో పని చేస్తున్న తూమకుంట గ్రామ వాసి, యం,సిద్దేశ్వర స్వామి కి యస్,టి,వో కుందుర్పి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలలో 26 సంవత్సరాలుగా ఆయన చేసిన సేవలను వారు ఈసందర్భంగా కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎస్ టి యు, స్టేట్ లీడరు ,కె,క్రిష్ణమూర్తి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,వై, రాజు, కె, రేవన్న ,జిల్లా కార్యవర్గసభ్యులు, చెన్నరాయప్ప, జయరాములు ,కె,బి,శివ లింగప్ప, తిప్పేస్వామి, పి,రాధాకృష్ణం రాజు, ఎ, హనుమంతప్ప, రామాంజినేయులు, మహేశ్ ,జె, క్రిష్ణమూర్తి, వాణిశ్రీ, ఆర్,సుబ్బరామప్ప ,నేత్రావతి, కృష్ణవేణి, పుష్ప. మంజునాథ, గురుస్వామి, తిప్పేస్వామి, మల్లికార్జున వీరేష్, బి, మంజునాథ, లోకేష్, విశ్రాంత ఉపాధ్యాయలు. నారాయణప్ప తది తరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



దామరచర్ల మండలం.అక్టోబర్ 17.(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు,ఇట్టి సందర్భంగా దీపావళి పండుగ ప్రాశస్త్యాన్ని తెలుపుతూ విద్యార్థులు వివిధ పాత్రల్లో వేషధారణ వేసి అందరినీ ఆకట్టుకున్నారు, సత్యభామ పాత్రలో కె.గీతాంజలి,శ్రీకృష్ణుడి పాత్రలో పి.సాగర్ జార్జ్,రుక్మిణి పాత్రలో ఆర్.ఎప్సీబా,నరకుని పాత్రలో యం.డి.అతీఫ్,నారదుని పాత్రలో యం.చరణ్ లు చక్కగా నటించారు,ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్.లీమా మేరీ విద్యార్థులను అభినందించి అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సిస్టర్ రాణి,ఉపాధ్యాయులు బైరం.సత్యనారాయణ,డాన్స్ మాస్టర్ సమీర్,భీష్మారెడ్డి,చంద్రశేఖర్,శ్రీను,జాన్ పీటర్,కిషన్,దుర్గ,సునీత,సులోచన తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పండుగా సందర్బంగా బాణాసంచ విక్రయం కోసం అనుమతులు తప్పనిసరిచింతపల్లి,, సి ఐవినోద్ బాబు ప్రకటన



జనసముద్రంన్యూస్,అక్టోబర్, తేది 17

దీపావళి పండుగా సందర్భంగా ప్రజలు భాణాచంచవిక్రయంఅనుమతి తప్పనిసరి తీసువాలి అని చింతపల్లి సిఐ వినోద్ బాబు తెలిపారు అక్రమంగా అనుమతులు లేకుండా బాణాసంచ విక్రయం జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు భద్రత దృశ్య ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో భద్రత ప్రమాణాలు తప్పనిసరి పాటించాలని సూచించారు.

బాణాసంచా అమ్మకం దారులు ముందుగానే అనుమతులు పొందడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చట్టబద్ధంగా విక్రయాలు జరగవచ్చు అని సి. ఐ. తెలిపినారు

# అక్షర విన్యాసముల పుస్తకావిష్కరణ.

## -రచయిత అగ్రహారం సత్యనారాయణకు ప్రశంసల జల్లు .



కుందుర్పి, అక్టోబరు 17, జనసముద్రం న్యూస్:

అక్షర విన్యాసములు అనే తెలుగు పద బాలశిక్ష పుస్తకాన్ని శనివారం కళ్యాణదుర్గంలో ఆవిష్కరించారు. రచయిత అగ్రహారం సత్యనారాయణ రచించిన అక్షర విన్యాసముల అనే పద బాలశిక్ష పుస్తకాన్ని చదివిన తోటి రచయితలు, కవులు, పట్టణ ప్రజలు ప్రశంసలు కురిపించారు. స్థానిక పెన్షనర్ భవన్ లో జరిగిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ కవి, విమర్శకులు రాజారాం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా చల్లా కిషోర్ హాజరయ్యారు. విశ్రాంత ఉద్యోగులు జి.మరెప్ప, గంగప్ప, తిప్పేస్వామి, జి పి నారాయణ, సుధీర్, అష్టావధాని గురువేపల్లి నరసింహులు, బద్దె నాయక్, తిమ్మారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రచయిత అగ్రహారం సత్యనారాయణ రచించిన పుస్తకాల నేపథ్యాన్ని , అతను చేసిన విశేష కృషిని కష్టాన్ని వివరించారు. సమాజంలో తన పుస్తకాలు తెలుగు భాషాభివృద్ధికి దోహదపడాలని వక్తలు ఆకాంక్షించారు. సభకు వచ్చిన వక్తలు ,పండితులు ,కవులు సత్యనారాయణ చేసిన కృషిని ప్రశంసించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచయిత నుండి రావాలని ఆశించారు. కవులు రచయితలు వారి రచనలను సమాజ అభివృద్ధికి తోడ్పడే విధంగా రచనలు చేయాలని చల్లా కిషోర్ చౌదరి అశాభావం వ్యక్తం చేశారు.

# తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 17 ద్వారకాతిరుమల ప్రతినిధి.

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శుక్రవారం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో గోపాలపురం నియోజవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని , నియోజవర్గానికి మంచి అభివృద్ధి సంక్షేమం అందించాలని కోరారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే తో పాటు గోపాలపురం నియోజవర్గానికి చెందిన పలువురు ప్రముఖ కూటమి నాయకులు తదితరులున్నారు .

# మూఢనమ్మకాల నిర్మూలనా సంఘం అధ్యక్షులు బైరి నరేష్ ని కలిసిన జి.కొట్టాల రామన్న



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18 ( పామిడి)

ముడానమ్మకాల నిర్మూలనా సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్,ని కలిసిన జి.కొట్టాల గ్రామానికి చెందిన కోయిలదిన్నె ప్రాంతవాసి రామన్నతో సామాజిక సంస్కరణలపై లోతైన చర్చ అత్యంత ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కలయిక కేవలం మర్యాదపూర్వక భేటీగా కాకుండా, సామాజిక మార్పు దిశగా ఒక మేధోమథనంగా నిలిచింది.సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలనుశాస్త్రీయ దృక్పథంతో ఎలా ఎదుర్కోవాలనే అంశంపై ఇరువురు తమ ఆలోచనలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న జి. కొట్టాల గ్రామ ప్రజలు కే శంకర్, రామన్న, చలపతి, సుధాకర్, తదితరులు హాజరయ్యారు.

# పోలవరం నిర్వాసితులకు ముందస్తు గా దీపావళి పండుగ

- రాష్ట్ర ప్రభుత్వంరూ 1,100 కోట్ల పరిహారం చెల్లింపుతో నిర్వాసితుల్లో ఆనందం
-శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
జీలుగుమిల్లిన్యూస్ అక్టోబర్ 17

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ముందస్తు దీపావళి పండుగ వచ్చిందని వారి సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని పోలవరం శాసనసభ్యులు చెర్రీ బాలరాజు అన్నారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపుల్లో భాగంగా తాజాగా రూ: 1,100 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకిఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో .తమ బ్యాంకు ఖాతాల్లో పరిహారం సొమ్ము జమ అయిన విషయం తెలుసుకుని, కృతజ్ఞతలు తెలియచేస్తూ కుక్కునూరు, వేలేరుపాడు, దేవీపట్నం మండలాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల నుంచి పలువురు ఎమ్మెల్యే కి ఫోన్ చేయగా ఆయన స్పందించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేలోపే ప్రతి ఒక్క నిర్వాసితునికి కూడా న్యాయం జరుగుతుందని



స్పష్టం చేశారు.

కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసేందుకు ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో.

నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కూడా అంతే చిత్తశుద్ధితో ఉన్నారన్నారు

గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటునిర్వాసితుల పరిహారం విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ ఏడాది జనవరిలోనే 1,000 కోట్ల పరిహారం నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు గుర్తు చేశారు. ఈ దీపావళి పండుగ ముందు తాజాగా మరో రూ: 1,100 కోట్లు విడుదల చేయటం నిర్వాసితుల కుటుంబాల్లో ఆనందాన్ని, వెలుగులను నింపుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

ఇంకా పరిహారం అందాల్సినవారు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించి గానీ, ఇళ్ళ నష్టపరిహారానికి సంబంధించి గానీ ఇంకా పెండింగులో ఉన్న బిల్లులతో పాటు కొత్తగా పెట్టబోయే బిల్లులను ప్రభుత్వానికి సమర్పిస్తే, నిర్వాసితుల ఖాతాల్లో పరిహారం జమచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడించారు.

అన్ని విషయాల్లో రాష్ట్రానికి మద్దతుగా నిలుస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, యువనేత, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ పంచాయతీలో ఆదాయ వనరులను సమకూర్చుకోవాలి :- ఎం పి డి ఓ సుజాతమ్మ

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ , అక్టోబర్ 17:

మండలం లోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ లోని ఆదాయ వనరులను సమకూర్చుకొని పంచాయతీ లను అభివృద్ధి పరచుకోవాలని ఎం పి డి ఓ సుజాతమ్మ తెలిపారు. మండల కేంద్రం అయిన ఒంటిమిట్ట లోని ఎంపీడీవో కార్యాలయం సభా భవనంలో శుక్రవారం గ్రామపంచాయతీలలోసొంతగావనరులనుసమకూర్చుకునే అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాతమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీలు ప్రభుత్వము ఇచ్చే స్కీముల మీద ఆధారపడకుండా గ్రామపంచాయతీలో ఖాళీగా ఉన్న స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహించుకొని వాటి బాడుగుల ద్వారా ఆదాయాన్ని పొందాలన్నారు. గ్రామపంచాయతీలో నూతనంగా ఏవైనా ఫ్యాక్టరీలు గాని, నివాస గృహాలు గాని నిర్మించుకోవాలంటే గ్రామపంచాయతీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో ఉన్న ప్రతి



ఒక్కరు సకాలంలో ఇంటి పనులు చెల్లించాలన్నారు. ఎవరైనా ఎన్నారైలు ముందుకు వచ్చి గ్రామాలను దత్తత తీసుకోవచ్చు అన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో అభివృద్ధి పనులను స్వచ్ఛందంగా నిర్వహించవచ్చు అన్నారు.

గ్రామాల్లో నివాస గృహిణిలు చెత్తా, చెదారాలను ఎక్కడబడితే అక్కడ పడేయకుండా తడి చెత్తను



,పొడిచెత్తనువేరుచేసిగ్రామంలోకిహరిత రాయబారుల వాహనం వచ్చినప్పుడు అందులో పడేయాలని తెలియజేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు, ఒంటిమిట్ట కార్యదర్శి సుధాకర్, పలు కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కోటి సంతకాల యజ్ఞం - గ్రామస్థాయి నుంచి ప్రజా గళం...

## పార్టీ బలోపేతం కోసం సమిష్టి కృషి అవసరం - శ్రీకాంత్ రెడ్డి పిలుపు



రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17

రామాపురం మండలంలోని కల్పనాయుని చెరువు, నీలకంఠరావు పేట గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ– కోటి సంతకాల సేకరణ కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ

"ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ఉద్యమం, పేదల ఆరోగ్య హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన



మహా యజ్ఞం. ఈ ఉద్యమాన్ని ప్రతీ గ్రామానికీ విస్తరించి, విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.సమిష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేద్దామన్నారు. కార్యకర్తలే పార్టీ స్థంభాలని, మీ సమస్యల్లో ఎల్లవేళలా మీ పక్కనే ఉంటాఅని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.కార్యకర్తలు, ప్రజలతో ఆత్మీయంగా మమేకమైన ఆయన, ప్రతి ఇంటిలోకి ఈ ఉద్యమం చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "కోటి సంతకాల ఉద్యమం" రామాపురం మండలంలోని కల్పనాయుని చెరువు, నీలకంఠరావుపేట గ్రామాలలో ప్రజల నుంచి విశేష స్పందనను పొందుతోంది. గ్రామస్థాయి నుంచి ప్రజల లోపల వెలిసిన చైతన్యమే ఈ ఉద్యమానికి బలంగా మారుతోంది.ఈ రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంతకం... పేదల ఆరోగ్య హక్కును కాపాడే శబ్ద బాణంలా మారాలన్నారు.

ఈ ఉద్యమం రాజకీయ పోరాటం కాదు – ప్రజల హక్కుల కోసం జరుగుతున్న సత్యాగ్రహం అన్నారు. రచ్చబండ కార్యక్రమాల సందర్భంగా గ్రామాల ప్రజలతోనూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోనూశ్రీకాంత్‌రెడ్డిఆత్మీయంగామమేకమయ్యారు. పేరుపేరునాపలకరిస్తూ,వారిఅభిప్రాయాలను ఆప్యాయంగా ఆలకించారు.

పార్టీనిఒక కుటుంబంగా భావిస్తూ – మీ అభిమానం, కష్టసుఖాల్లో ఉన్న నిబద్ధతే పార్టీ బలం అని పేర్కొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్

## ముఖ్య అతిథులుగా నిశాంత్ కుమార్, మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17:

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలు శుక్రవారం సాయంత్రం రాయచోటి లోని జూనియర్ఆవరణంలో కళాశాల ఆవరణంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన షాపింగ్ స్టాళ్లు ఫుడ్ కోర్టులను సందర్శించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వం 8,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అంగీకరించిందన్నారు.

అన్నమయ్య జిల్లా రాయచోటిలో వాణిజ్య పన్నుల శాఖ డిఆర్డిఏ తదితర శాఖల ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ ను ప్రజలందరూ సందర్శించి జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరుతున్నలబ్ధిపైఅవగాహన పెంచుకొని వస్తువుల మరియు సేవల వినియోగాన్ని పెంచుకోవాలన్నారు.

ఈ సందర్భంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ప్రజలందరూ అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ కు విచ్చేసి జిఎస్టి తగ్గింపు పై అవగాహన పెంచుకొని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందించే లబ్ధిని వినియోగించుకోవాలన్నారు.

ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నాలుగు వారాలపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్



కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని నేటి నుండి మూడు రోజులపాటు అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ కు జిల్లా ప్రజలందరూ విచ్చేసి అన్ని కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా కోరారు.

అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు షాపింగ్ ఫెస్టివల్ కు వచ్చిన ప్రజలను అలరించాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్డీవో శ్రీనివాస్, పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్,వాణిజ్యపన్నుల శాఖ అధికారులు, టూరిజం శాఖ అధికారి నాగభూషణం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదంలో లో గాయపడిన టీడీపీ కార్యకర్తను పరామర్శించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**గాలివీడు జన సముద్రం న్యూస్ అక్టోబర్ 17**

శుక్రవారం రోజు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు గాలివీడు మండల కార్యకర్త శివారెడ్డి నాగమణిల ద్విచక్ర ప్రమాదం జరిగి గాయపడిన వారిని పరామర్శించి, మెరుగైన వైద్యం కోసం తిరుపతి సిమ్స్ కు దగ్గరుండి పంపించిన టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

## మండ్ల వారి నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17**

రాయచోటి పట్టణం ప్రీతం కళ్యాణ మండపంలో శుక్రవారం రోజు జరిగిన రాయచోటి పట్టణం పాత రాయచోటి వాస్తవ్యులు మండ్ల రవీంద్ర కుమారుడు శ్రావణ్ కుమార్ - తేజశ్వని ల వివాహ నిక్షితార్థం వేడుకలకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## 10వ వార్డు లో తలెత్తిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన వేముల మంగమ్మ





**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 17:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 10వ వార్డు లో డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం ను ఆ వార్డు మహిళా నాయకురాలు వేముల మంగమ్మ మున్సిపల్ వారితో దగ్గర ఉండి శుభ్రం చేయించటం జరిగింది. దీంతో ఆ వార్డు ప్రజలు మంగమ్మ చేసిన మంచి పనిని చూసి హర్షం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టులపై దాడులు సరైన విధానం కాదు.. ఏపీఐజేఏ అధ్యక్షుడు యం. రాజా



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 17 :**

గుంటూరు జిల్లా బిగ్ టీవీ, ఐ న్యూస్ టీవీ కి చెందిన సాయి, నాగేశ్వరరావు, చైతన్య, వలి అనే పాత్రికేయులపై జరిగిన దాడులను ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు యం.రాజా తీవ్రంగా ఖండించారు. ఈ దాడులు మీడియా స్వేచ్ఛపై విరుచుకుపడిన చర్యలని, జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే తమ బాధ్యతగా నిర్వర్తిస్తున్న సమయంలో ఇలాంటి దాడులు జరగడం అత్యంత విచారకరమని ఏపీఐజేఏ అధ్యక్షులు యం.రాజా అన్నారు. ఈ సంఘటనపై ప్రభుత్వ అధికారులు తక్షణం విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధుల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక లోక్ సభ రాజ్యసభ అసెంబ్లీలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని ఒక్క జర్నలిస్టుని టార్గెట్ చేస్తే దేశవ్యాప్తంగా జర్నలిస్ట్ సోదరులు ఐక్యమాత్రంతో ముందుకు రావాలని ఏపీఐజేఏ అధ్యక్షులు యం.రాజా ఆయన కోరారు.

వాస్తవాలను వెలుగులోకి, చీకట కోణాలని, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వాస్తవ కథనాలు ప్రచురించడంతో మీడియా ఎలక్ట్రానిక్ ప్రతినిధులపై దాడిని తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టుల ఐక్యతతోనే ఇలాంటి దాడులను అరికట్టవచ్చని ఏపీఐజేఏ అధ్యక్షుడు యం.రాజా స్పష్టం చేశారు.




## విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు : దుర్గి తహశీల్దార్ జి.కరుణ్ కుమార్







**జనసముద్రంన్యూస్, దుర్గి, అక్టోబర్ 17:**

సమాజంలో విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని దుర్గి తహశీల్దార్ జి.కరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గిలోని ఉపాధి హామీ మీటింగ్ హాల్ నందు కార్డ్స్ సంస్థ బాలబాట

దుర్గి మండల (ఏసిఓ) ఏరియా కోఆర్డినేటర్ కుక్కమూడి ప్రమీల ఆధ్వర్యంలో జరిగిన ఆర్ట్స్ సంస్థ బాలబాట (డివో లు) డెవలప్మెంట్ ఆర్గనైజర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా విద్య కోసం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమానికి దుర్గి మండల బాలబాట ఏసిఓ కుక్కమూడి ప్రమీల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దుర్గి మండల అభివృద్ధి అధికారి పి సుగుణ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా విద్యకు సంబంధించి చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ విద్య ఉంటేనే ఎక్కడైనా రాణించగలమని అన్నారు. దుర్గి మండల హౌసింగ్ ఏఈ సిహెచ్ ఎస్తేరు రాణి మాట్లాడుతూ డిఓ లంతా విద్యార్థి దశలోనే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆమె కోరారు.

కార్డ్స్ సంస్థ బాలబాట డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ మాట్లాడుతూ

సరస్వతి ఏ ఒక్కరి సొత్తు కాదని, కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా దళితుల విద్యాభివృద్ధి కోసం పనిచేస్తుందని, గ్రామాలలో డివోల ద్వారా ఒకటి నుండి 5వ తరగతి చదివే దళిత విద్యార్థులకు ఆటపాటలద్వారావిద్యానందించటం,పల్లెల్లోపచ్చదన ం- పరిశుభ్రత,పెరటి తోటల పెంపకం,స్వయం సహాయక జీవన విధానం అను నాలుగు అంశాలపై పనిచేస్తుందనీఅన్నారు. నరసరావుపేట కార్డ్స్ సంస్థ బాలబాట డిప్యూటీ డైరెక్టర్ డి సుబ్బారావు కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా ద్వారా చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

కార్డ్స్ సంస్థ బాలబాట (ఆర్ సి ఓ) రీజనల్ కోఆర్డినేటర్ పేరుపోగు ప్రసాద్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా డివోలకు చేస్తున్న సహాయం మరువలేనిదని అన్నారు.

దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలను కొనియాడారు.

ఈకార్యక్రమం మొదటగా బాలబాటకు సంబంధించి గేయాలను ఆలపించి బాలబాట ప్రతిజ్ఞ, నినాదం డివో లతో చేయించారు.

అనంతరం (డివో) డెవలప్మెంట్ ఆర్గనైజర్ లకు రెండు నెలల ప్రొవిజన్స్ ముఖ్యఅతిధుల చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో 25 మంది దుర్గి మండల బాలబాట డి ఓ లు పాల్గొన్నారు.

## ప్రజాహితం కోసం జర్నలిస్టు పనిచేయాలి





**కుందుర్పి, అక్టోబరు 17, జనసముద్రం:**

ప్రజా హితం కోసం ఉపయోగపడేలా వార్తలు రాయాలని, సి.ఆర్. మీడియా అకాడమీ, ఛైర్మన్ ,ఆలపాటి సరేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో రెండురోజుల పునశ్చరణ తరగతులను ఆయన ప్రారంభించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ

నిబద్ధత, నేర్చుకోవాలన్న తపన విలేఖరులకు వుండాలని సూచించారు . జర్నలిజం వృత్తి లో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగేందుకు ఎంతో నిబద్ధత కలిగివుండాలని ఆయన సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పాత్రికేయ వృత్తిలో రాణించాలని కోరారు.

రెండు రోజుల శిక్షణ కార్యక్రమాల్లో తొలిరోజు సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్ కుర్రా కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎ,వన్ ,పై తొలి ప్రసంగాన్ని చేశారు. ప్రస్తుత ఆధునిక పరిస్థితులలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యత అన్ని రంగాల్లోనూ పెరుగుతూ పోతుందన్నారు వైద్యులు ఇంజనీర్లు పరిశోధకులతో సహా అన్ని రంగాల్లోనూ ఎ,వన్ , ని వినియోగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు పత్రికారంగంలో చాట్ జిపిటి, పర్ఫెక్స్ సిటీ, గూగుల్ జెమిని వంటి యాప్ లు వినియోగించడం ద్వారా పాత్రికేయులు తమ సమయాన్ని ఆదా చేసుకోగలరు అన్నారు. కావలసిన కంటెంట్ ఇమేజ్ వీడియోలను ఈ యాప్ ల ద్వారా పొందవచ్చు అన్నారు. అతి తక్కువ సమయంలో మనకు అవసరమైన కంటెంట్ తోపాటు చిత్రాలు వీడియోలు రూపొందించుకోవడం జరుగుతుందన్నారు .అయితే వీటికి సరైన రీతిలో ఇన్ పుట్స్ ఇవ్వడం ద్వారా కరెక్ట్ అవుట్ పుట్ ను పొందవచ్చు అన్నారు. రచనలు రాయడం, భాష మార్చడం, ఫోటోలు వీడియోలను రూపొందించడం డేటాను చూడడం వంటి పనులు చేయవచ్చునారు. నోట్ ప్యాడ్ ఎల్ ,ఎం ద్వారా సమాచారాన్ని కావలసిన రీతిలో రూపొందించుకోవచ్చు అన్నారు ఏది అడిగినా ఇవ్వడానికి ఎ,వన్ ,సిద్ధంగా ఉందని అడగగలిగేసామర్థ్యాన్నిపాత్రికేయులుపెంపొందించు కోవాలని ఆయన సూచించారు అయితే

ఈ సమాచారం అంతా సామాజిక శ్రేయస్సుకు కట్టుబడి ఉండేలా చూసుకోవడం ముఖ్యం అన్నారు.

అనంతరం ఆంధ్రజ్యోతి అనంతపురం, ఎడిషన్ ఇంచార్జ్ ,విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ .జర్నలిజం ఉద్యోగం కాదని వృత్తి అని పేర్కొన్నారు. వేసే ప్రతి అడుగులో వ్యవస్థలో లోపాన్ని ఎత్తి చూపడం ద్వారా సామాజిక అభ్యుదయానికి కట్టుబడి ఉండాలని సూచించారు .వార్తలకు సమాచార సేకరణ చేసేందుకు సమాజంలోని మనుషులతో మంచి సంబంధాలు కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు.

వార్తలను సరైన సమయంలో ప్రాధాన్యతా క్రమంలో పంపడం ద్వారా డెస్క్ జర్నలిస్టులకు కొంత మేర సౌలభ్యం కలిగించవచ్చు అన్నారు.

ప్రతి వ్యక్తి తమకునమ్మకమైనవ్యక్తితో సమాచారం పంచుకోవడానికి ఇష్టపడతారని ఆయన తెలిపారు. వార్త సేకరణలో యాంత్రికంగా పని చేయకూడదని, ప్రజలతో కలిసి పోవాలని ఆయన సూచించారు వార్త లోనిఅంశాలనుసరైనవో కాదో ధ్రువీకరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఒక వార్తకు సంబంధించిన అంశాన్ని తరువాత ఫాలోఅప్ చేసుకోవడం కూడా నేర్చుకోవాలని సూచించారు.

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, ఐ , వి ,సుబ్బారావు మాట్లాడుతూ. సంఘటనా స్థలాన్ని సందర్శించి రాసే వార్తలు ప్రజల మన్ననలు పొందుతాయన్నారు మండల విలేఖరులు వారానికి ఒక్క రోజైనా విధిగా రెండు గ్రామాల్ని సందర్శించి ప్రజల సాధక బాధకాలును తెలుసు కోవాలని సూచించారు.

టెక్నాలజీ వల్ల వార్తల్లో వేగం పెంచవచ్చని, అయితే వార్తల్లో నిజానిజాలను మానవమేధ మాత్రమే గుర్తించగలరని ఆయన అన్నారు. ప్రశ్నించడం అనేది విలేఖరుల హక్కుగా గుర్తించాలని, అది వారి వ్యక్తిత్వంలో భాగమైపోవాలని ఆయన సూచించారు. జర్నలిజంలో తగ్గిపోతున్న విలువల్ని కాపాడే ధైర్యాన్ని ప్రతి ఒక్క పాత్రికేయుడు కలిగి ఉండాలని ఆయన సూచించారు.

ఈ పునశ్చరణ తరగతులకు సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ , ఆలపాటి సురేశ్ కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని గ్రామీణ మండలాల లు రెండు వందలు మంది విలేకరులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి జరిగిన సంఘటనపై నిరసనలు. దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి.





జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17
ద్వారకాతిరుమల ప్రతినిధి. ఏలూరు జిల్లా

ద్వారకాతిరుమలగ్రామంలోతహసిల్దార్ కార్యాలయం దగ్గర శుక్రవారం ఉదయం నల్ల బ్యాడ్జిని ధరించి నిరసన తెలిపారు.
భారత ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎం ఆర్ పి ఎస్ , ఎం పి ఎస్ , ఎం ఈ ఎఫ్ అనుబంధాల సంఘలు డిమాండ్ చేశారు.
తహసిల్దార్ కార్యాలయం లో ఎమ్మార్వో కి వినతిపత్రం అందచేసి వారు మాట్లాడుతూ అక్టోబర్ 7వ తారీఖున భారత సుప్రీంకోర్టు ప్రధాన
న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడడం అనాగరికమైందని ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదని ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసిందని దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారని అన్నారు.
దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడంకొన్నిఆధిపత్యశక్తులుజీర్ణించుకోలేకపోతున్నా యని అందుకే అహంపూరితమైన దాడులకు తెగబడుతున్నారని దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో విచారణ చేయించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టి దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి దాడి వెనుక ఉన్న వ్యక్తులకు కూడా శిక్షలు పడేలా సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ కంకిపాడు గాంధీ, వైస్ ప్రెసిడెంట్ సిద్దయ్య, మండల కన్వీనర్ మద్దాల వెంకటేశ్వరరావు, మండలంలోని ఎస్సీ కమ్యూనిటీ గ్రామంలోని పంచాయతీలోని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లూనవత్ శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కస్తూరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లూనవత్ శ్రీను ఉదయం గుండెపోటుతో హటత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ కస్తూరినగరం గ్రామానికి వెళ్లి లూనవత్ శ్రీను గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారితో మాట్లాడుతూ శ్రీను గారి మరణానికి గల కారణాలు తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు అలాగే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎలాంటి అవసరం ఉన్న మమ్మల్ని ఆశ్రయించాలని కోరారు. అంతేకాదు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భీమా ద్వారా అందిస్తున్న 5 లక్షలు తొందరగా వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- సమృద్ధిగా ఉపాధి శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు
- జనహిత మార్నింగ్ వాక్ తో మారనున్న పల్లెల రాత
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17
దేవరకొండ మండలంలోని జటావత్ తండా మరియు కొర్ర తండాలో. జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి పర్యటించి,గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.
ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.
ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకుఅందించడం,ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. పేద ప్రజలకు అండగా,ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.
ఇందిరమ్మ ఇండ్లతో పేద ఇంటి కల సహకారం అయింది అని హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, అన్ని విభాగాల అధికారులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం.





- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ సారి కాంగ్రెస్‌కే పట్టం కట్టడం ఖాయం.
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17
దేవరకొండ మండలంలోని ఇద్దంపల్లి గ్రామానికి చెందిన నీరుకంటి రాజశేఖర్,చుక్క వెంకటయ్య,జంతుక ప్రశాంత్, ఇమ్మడి కొండలమ్మ గార్లతో పాటు 40కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో విశేషమైన మార్పులు తీసుకోవస్తున్నాం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు మాల్ రెడ్డి శ్రీలత రవీందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్. కరుణాకర్,వెంకటయ్య, నీరుకంటి వాసు, ముత్తయ్య, విష్ణు,ఎస్ కే. అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజా వైద్య వ్యవస్థను పటిష్టం చేయాలి:

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్.





మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్.17

మహబూబాబాద్, జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనివైద్యాధికారులు,సిబ్బందిసమన్వయం తో పనిచేసి ప్రజా వైద్య వ్యవస్థను పటిష్టం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్ అన్నారు.
ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్ గారి అధ్యక్షతన, జిల్లాలోని (21) ఇరవై ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు సీనియర్ అసిస్టెంట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని పరిపాలనపై సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ కార్యక్రమాల అమలు కార్యక్రమాలను అన్నిటిని ఆన్లైన్లో అప్డేట్ చేయాలని,
వచ్చిన ఫైనాన్స్ మ్యాటర్స్ ని ఎప్పటికప్పుడు సీనియర్ అసిస్టెంట్స్ ఫాలోఅప్ చేయాలని, మూడు నెలలు లేదా ఆరు నెలలకు ఒకసారి ఆడిట్ చేపించుకోవాలని అన్నారు.
అలాగే ఏ ఫైలు పెండింగ్లో ఉండకుండా ఎప్పటికప్పుడు ఉద్యోగుల యొక్క మరియు ప్రోగ్రాంలయొక్కబిల్లులనుచేయాలని. ఉద్యోగులంద రూఒకరికొకరు సమన్వయంగా విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రజల ఆరోగ్య సమస్యలను నివృత్తి చేస్తూ ప్రజల మధ్య ఉండే విధంగా సహకరించుకోవాలని సూచించారు.

# సుప్రీంకోర్టు సిజెఐ పైన దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ

జనసముద్రం న్యూస్ 17 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి గారి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎల్కతుర్తి మండలం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం , ధర్నా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇంచార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో జరగగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ పాల్గొనగా ఈ సందర్భంగా మాట్లాడుతూ జస్టిస్ బిఆర్ గవాయి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చని. దేవుడు విషయంలోనే గవాయి తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీంకోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే చెబుతున్నారో ఆ ధర్మంను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా అందుకు తగిన ఆధారాలు ఉన్నాయ..? అని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి మీద దాడి ఎందుకు చేశారో సమాజంలో ఉన్న దళితులందరూమేధావులందరూగమనిస్తున్నారనితెలిపారు.
ఇప్పటికైనా ఈ కుల దురాహంకారాలు మానుకొని దళితుల మీద దాడులు చేసుడు మానుకోవాలని హితవు పలికారు.
ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులను అందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.
అనంతరం సుప్రీంకోర్టులో సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు





చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని ఎల్కతుర్తి మండల తహశీల్దార్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో ఇంచార్జ్ బొంకూరి కార్తీక్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు యేల్తూరి సురేష్ మాదిగ ఎంఎస్ఎఫ్ గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏల్తూరి వినయ్ మాదిగ చింతలపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ రాజేందర్ నవీన్ రమేష్ శ్రీకాంత్ బన్నీ బాబ్లు పవన్ టిల్లు మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు సూచన – దీపావళి సీజన్‌లో ఆన్‌లైన్ మోసాల నుండి జాగ్రత్త!



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17
మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయం దీపావళి సందర్భంగా స్పెషల్ ఆఫర్లు, భారీ డిస్కౌంట్లు, గిఫ్ట్ లింకులు అంటూ సోషల్ మీడియా, మెసేజ్‌లు, ఈమెయిల్‌లు, వెబ్‌సైట్ల ద్వారా ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి, బ్యాంక్ వివరాలు, ఓటీపీ లు, యూపీఐ పిన్‌లు తీసుకొని ఖాతాల్లోని డబ్బులను దోచుకుంటున్నారు.
హెచ్చరిక: అక్టోబర్ 1 నుండి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 390 మంది మోసపోయి రూ. 8.5 లక్షల వరకు నష్టం కలిగింది.

**మోసగాళ్ల విధానం:**

నకిలీ షాపింగ్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను ఆకర్షించడం.
వాట్సాప్, ఎస్ఎంఎస్ టెలిగ్రామ్ ద్వారా ఫిషింగ్ లింకులు పంపడం.
యాప్ డౌన్‌లోడ్ చేయమని చెప్పి బ్యాంక్ వివరాలు సేకరించడం.
గూగుల్‌లో నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు చూపించడం.

**ప్రజలకు సూచనలు:**

ధృవీకరించిన వెబ్‌సైట్లు మరియు అధికారిక యాప్స్ ద్వారానే కొనుగోలు చేయండి.
టెలిగ్రామ్ లేదా ఇతర లింక్‌ల ద్వారా ఏపీకి ఫైల్స్ డౌన్‌లోడ్ చేయవద్దు.
ఎవరికీ బ్యాంక్ వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్‌లు పంచుకోవద్దు.
ముందుగానే చెల్లింపులు చేయకుండా, “కాష్ ఆన్ డెలివరీ (కోడ్)” సదుపాయాన్ని వినియోగించండి.
ఎలాంటి మోసాలు జరిగిన వెంటనే 1930 నంబరుకు కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి. “మోసపోకుండా జాగ్రత్త అవగాహనే రక్షణ.”

**సైబర్ నేరాల నుండి రక్షణ కోసం:**

1930 www.cybercrime.gov.in సుధీర్ రమ్నాథ్ కేకన్, ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారి, మహబూబాబాద్

# బీసీ సంఘాల జేపీసీ తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ మద్దతు




జనసముద్రం న్యూస్ అక్టోబర్ 17
బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనలో బిజెపి ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తుండడంతో బీసీలకు స్థానిక సంస్థలలో 42 రిజర్వేషన్ల సాధనకు, అదేవిధంగా బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చాలని బిసి సంఘాల జెఎసి అక్టోబర్ 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది.
ఈ బంద్‌కు సిపిఐ పార్టీ అశ్వరావుపేట మండల సమితి నుండిపూర్తిసహకారం అందిస్తామని సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం అన్నారు.

sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram